

నాంపల్లి: గణేశుని నవరాత్రులలో భాగం గా తుమ్మలపల్లిలో అక్షర కలం తెలుగు దినపత్రిక జర్నలిస్ట్, శంకర్ రావు దంపతులు మరియు గ్రామ ప్రజలు ఘనంగా పూజలు నిర్వహించారు.


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com



అక్షరకలం తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.

గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు

epaper.aksharakalam.com
aksharakalam@gmail.com

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955



సంపుటి : 17 సంచిక : 205 | 04-09-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


## బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

- రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది
- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి
- గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త
- రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రావు
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు.



వార్త 2లో

## పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

- ఎంపిగా గెలిపించినా పట్టించుకోని నేత
- తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం
- గ్రీన్ ఛానల్ ద్వారా ప్రాజెక్టులకు నిధులు మంజూరు
- మూసాపేట కార్నింగ్ కంపెనీలో రెండో యూనిట్ ప్రారంభం
- అవకాశాలను అందిపుచ్చుకోవాలని సిఎం రేవంత్ పిలుపు





ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

వార్త 2లో



## నేను ప్రజల వెనకే ఉన్నా

### నేనెవరి వెనకా లేనన్న సిఎం రేవంత్



మహబూబ్ నగర్, అక్షరకలం ప్రతినిధి

భారత రాష్ట్ర సమితి నేతలను ప్రజలు తిరస్కరించారని, అలాంటి వారి వెనుక తాను ఎందుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వారి రాజకీయ లబ్ది కోసం తనను వాడుకుంటానని అంటే ఎలా అని అన్నారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు- చేసిన ఎమ్మెల్సీ కవిత.. హరీశ్‌రావు వెనుకాల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలపై సీఎం తాజాగా స్పందించారు. నేను కవిత వెనుకున్నానని కొందరు అంటు-న్నారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నానని మరికొందరు అంటున్నారు. నేను ఎవరి వెనుకా లేను. ఇప్పటికే ప్రజలు వాళ్లను తిరస్కరించారు. అలాంటి వారితో కలిసే సమయం నాకు లేదు. ప్రజల వెంట మాత్రమే ఉంటాను. మీ కుల, కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్ని తీసుకురావొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు.

## కెసిఆర్ వదిలిన బాణం కవిత

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్త వమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు- యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడు తున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం అని అన్నారు.

## సంతోష్‌కు ధనదాహం ఎక్కువే

### పోచంపల్లి శ్రీనివాసరెడ్డితో వెంచర్లు

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ, కేసీఆర్ మరో బంధువు అయిన జోగినపల్లి సంతోష్ కుమార్ మీద కూడా కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు గుప్పించారు. సంతోష్ రావు దన దాహానికి అడ్డుఅదుపు లేదు. సిరిసిల్ల ఇసుక లారీ కేసులో దళితులను టార్చర్ చేసింది సంతోష్.. చెడ్డ పేరు మాత్రం కేటీఆర్‌కు ఇచ్చారు. ముందులో మంచింగ్ చేయడానికి ఒకడు ఉండాలి వీడు వాడే అంటూ విమర్శలు గుప్పించారు. సంతోష్‌కు ఎమ్మెల్యే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు. ఇప్పుడు షాట్. ఇది నాకు చెప్పింది పల్లా రాజేశ్వర్ రెడ్డి. 750 కోట్ల విల్లా ప్రాజెక్టు నిర్మాణంలో వీరిద్దరి దోస్తానా ఉంది. నవీన్ రావు ఎమ్మెల్సీకి పదవి ఎలా వచ్చింది.. సంతోష్ వల్లనే అని నవీన్ స్వయంగా చెప్పుకున్నాడు. హరీష్ రావు , సంతోష్ రావులు తలో వర్గం మేంటేయిన్ చేస్తూ కాంగ్రెస్ , బీజేపీలతో కుమ్మక్కు అయి బిఆర్ఎస్ ఓడిపోయేలా చేశారు. చివరకు కెసిఆర్ కామారెడ్డిలో ఓడిపోయేలా చేశారు. హరీష్ రావు మీడియాను మేనేజ్ చేస్తే, రాం అన్న యూట్యూబ్ ను మేనేజ్ చేస్తారు. రాం అన్నకు చెప్తున్న.. నువ్వు కూడా హరీష్ రావు లాగా నేర్చుకో. కూతురిగా చెప్తున్న వీళ్ళను పార్టీలో ఉంచుకుంటే వీళ్లు మిమ్మల్ని కూడా మింగేస్తారు. వీరు ఇద్దరు మేక వన్నె పులులు అంటూ కెసిఆర్‌ను కవిత హెచ్చరించారు.

2 లో..



## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు అడగడం లేదు మీడియాతో మంత్రి బండి సంజయ్



## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

2 లో..

తను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన కారణంగా బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్ తనపై సస్పెన్షన్ వేటు- వేయడంతో.. తన నిజాయితీని నిరూపించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఆమె వివరించారు.



## హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే

- గతంలోనే తాను ఈ విషయం చెప్పా
- ఇప్పుడు కవిత కొత్తగా చెప్పిందేమీ లేదు
- పోచంపల్లి, నవీన్‌రావు అక్రమాలపై విచారణ జరపాలి
- మీడియాతో ఎంపి రఘునందన్ రావు డిమాండ్

వార్త 2లో

# కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

### ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు అడగడం లేదు

### మీడియాతో మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, అక్షరకలం ప్రతినిధి**

కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కేసీఆర్ బిడ్డ రాజీనామా చేస్తే ఏమవుతుందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం? చేయకపోతే ఎం? అంటూ అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు. కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనా లాభం ఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

# హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే

### గతంలోనే తాను ఈ విషయం చెప్పా

### ఇప్పుడు కవిత కొత్తగా చెప్పిందేమీ లేదు

### పోచంపల్లి, నవీన్‌రావు అక్రమాలపై విచారణ జరపాలి

### మీడియాతో ఎంపి రఘునందన్ రావు డిమాండ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని భాజపా ఎంపీ రఘునందన్ రావు అన్నారు. కవిత కూడా ఇప్పుడు అదే విషయంచెబుతోందని అన్నారు. ఆమె ఇప్పుడు మీడియాతో కొత్తగా చెప్పింది ఏం లేదని పేర్కొన్నారు. వాళ్ల పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడదల్చుకోలేదని తెలిపారు. కవిత చెప్పిన మోకిల ప్రాజెక్టు అవకతవకల గురించి విచారించాలని చెప్పారు. పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు. జడ్పీ అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పాను. ఆరోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బందిపెట్టాలని చూసినట్లు– గతంలోనే చెప్పా. కవిత ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేది. ఆమె మాటలతో భారత రాష్ట్ర సమితి అవినీతి పునాదుల మీద విస్తరించబడిందని తేలింది. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో భారత రాష్ట్ర సమితి పెద్దలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుంది. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాల మీద మీరు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని రఘునందన్‌రావు కవితను ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు– చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు. మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉండేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.

# పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

### సస్పెండ్ చేయడంతో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి

**హైదరాబాద్,**

తను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన కారణంగా బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్ తనపై సస్పెన్షన్ వేటు– వేయడంతో.. తన నిజాయితీని నిరూపించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు– ఆమె వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు– చేసిన విలేకర్ల సమావేశంలో కవిత మాట్లాడారు. తన ఆత్మాభిమానం కాపాడుకునేందుకు తాను ఈ పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యల వల్ల ఏదో జరిగిపోయినట్లు– దుష్టచతుష్టయం ఏదో ప్రచారం చేస్తుందంటూ కవిత మండిపడ్డారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్లుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ వద్దకు వెళ్లితే.. తనను గన్‌మెన్లు అడ్డుకున్నట్లు రాయించారన్నారు. ఆరడుగుల బుల్లెట్ ఈ రోజు తనను గాయపరిచిందన్నారు. సంతోష్ రావు.. చేసిన పనులతో కేటీఆర్‌కు చెడ్డ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ మూరాలు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కుమ్మక్కయ్యాయన్నారు. హరీష్ రావును పక్కన పెట్టుకుని.. నిజాలు మాట్లాడిన తనను బయటకు పంపాంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హరీష్ రావు బబుల్ షూటర్

### సమస్యను సృష్టించి సాల్వ్ చేసానని చెప్తాడు

### మీడియా సమావేశంలో కవిత విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఆమె మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో సంచలన కామెంట్లు– చేశారు. హరీష్ రావు, సంతోష్ రావులపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగుతోందని అన్నారు. హరీష్‌రావు ట్రబుల్ షూటర్ కాదని, బబుల్ షూటర్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు అన్యాయం జరగనివ్వనని స్పష్టం చేశారు. కవిత వేరే పార్టీలో చేరుతుందంటూ జరుగుతుందన్న ప్రచారంపై కూడా ఆమె క్లారిటీ– ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరనని, తనకు ఏ పార్టీతో పనిలేదని స్పష్టం చేశారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడాకే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు. తన 20 ఏళ్ల జీవితాన్ని బీఆర్ఎస్, తెలంగాణ కోసం పనిచేయడానికి వెచ్చించానని, సస్పెన్షన్‌పై మరోసారి ఆలోచించాలని కవిత కోరారు. అయినా తనకు ప్రజలున్నారని, వాళ్ల దగ్గరికే వెళ్తానని చెప్పారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీ–ఆర్‌ను ఓడించేందుకు ప్రత్యర్థులకు హరీష్‌రావు డబ్బు పంపారన్నారు. పోచంపల్లికి మోకిలాలో వందల కోట్ల ప్రాజెక్ట్ వచ్చిందని, హరీష్‌రావు ,సంతోష్ బీఆర్ఎస్‌ను జలగల్లాగా పట్టిపీడిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీతో ఇద్దరూ అంటకాగుతున్నారన్నారు.

# పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

### ఎంపిగా గెలిపించినా పట్టించుకోని నేత

### తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం

### గ్రీన్ ఛానల్ ద్వారా ప్రాజెక్టులకు నిధులు మంజూరు

### మూసాపేట కార్నింగ్ కంపెనీలో రెండో యూనిట్ ప్రారంభం

### అవకాశాలను అంది పుచ్చుకోవాలని సిఎం రేవంత్ పిలుపు

**మహబూబ్ నగర్,అక్షరకలం ప్రతినిధి**






ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన



కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక ఏ కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ,ఎస్టీలకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు– చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని పేర్కొన్నారు. చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటు–లో లేక వలసలు పోయారు. కృష్ణా జలాలు పక్క నుంచి వెళ్తున్నా తాగు, సాగు నీటి సమస్యలు ఉన్నాయి. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా అండగా నిలిచింది. కెసిఆర్ మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించారని సిఎం అన్నారు.





కెసిఆర్‌ను ఎంపిగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని సిఎం రేవంత్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పేరుకే పాలమూరు వర్సిటీ– అయినా.. పిజి కాలేజీగానే మిగిలింది. చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుంది. జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నాం. 14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు– చేస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి జిల్లా వేదిక కాబోతోందని సిఎం స్పష్టం చేశారు.కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు– రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

### రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది

### నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు

### కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి

### గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త

### రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రీవు

### మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్చిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్చిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీ–ఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు– చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు– కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు– చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని చెప్పాను. దానిలో తప్పేముంది? నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు– ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా?సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుందని అంటూ అనేక విషయాలన మీడియాముందుంచారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్చిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# చైనా రక్షణ పాటవ ప్రదర్శన

## పుతిన్ సహా ప్రపంచ దేశాల ప్రతినిధులు హాజరు

బీజింగ్,

చైనా మరోమారు తన సైనిక పాటవాన్ని ప్రదర్శించింది. తియాన్మెన్ స్క్వేర్ వేదికగా ఏర్పాటు చేసిన సైనిక బలాన్ని ప్రపంచదేశాలు వీక్షించేలా చేసింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ లాంటి వారు పాల్గొనడం విశేషం. అమెరికా సుంకాల బెదిరింపుల వేళ.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ముందు రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని అన్నారు. శాంతా-యుద్ధమా, చర్చలా-ఘర్షణా.. ఏం కావాలో తేల్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన ఏర్పాటు-చేసింది. ఈక్రమంలో తొలిసారి అధునాతన యుద్ధ విమానాలు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ సామగ్రిని ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి 26 దేశాల నేతలు హాజరయ్యారు. ప్రతిష్ఠాత్మక తియానన్మేన్ స్క్వేర్ ఇందుకు వేదికైంది. దీనిని ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పించారు. జిన్‌పింగ్‌తో పాటు- ఇందులో పాల్గొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా నాయకుడు కిమ్‌జోంగ్ ఉన్ గురించి ట్రంప్ మాట్లాడుతూ.. ఈ ముగ్గురు యూఎస్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. రెండో ప్రపంచయుద్ధంలో చైనా కోసం పోరాడిన అమెరికన్ సైనికుల త్యాగాలను గుర్తించాలన్నారు. యుద్ధం నేపథ్యంలో చైనాకు మద్దతిచ్చి, ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ్ గుర్తిస్తారా.. లేదా..? అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ అన్నారు. ఈ తరుణంలో జిన్‌పింగ్ నుంచి స్పందన వచ్చింది. దేశం సైనిక సామర్థ్యాలను మరింత పెంచుతామని ఈసందర్భంగా చైనా అధ్యక్షుడు ప్రతిజ్ఞ చేశారు. దేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని రక్షించడంలో సైనికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈసందర్భంగా తైవాన్‌ను పరోక్షంగా ప్రస్తావించారు. అది తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. ప్రస్తుతం అక్కడ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇక, ఈ కార్యక్రమంలో చైనాలో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ హాజరయ్యారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు పాల్గొన్నారు.

# బీజింగ్‌లో కిమ్‌తో పుతిన్ ప్రత్యేక భేటీ

## ఉక్రెయిన్‌తో యుద్ధంలో సాయపడినందుకు కృతజ్ఞతలు

బీజింగ్

ఉక్రెయిన్ ఆక్రమించుకొన్న క్రస్క్ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు ఉత్తరకొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ చేసిన సాయానికి రష్యా అధినేత పుతిన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ యుద్ధంలో మాస్కో సేనలకు అండగా.. ఉత్తరకొరియా నుంచి కూడా ప్రత్యేక దళాలు రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా బీజింగ్‌లో ప్రత్యేక పరేడ్ ఏర్పాటు-చేసింది. దీనికి పుతిన్ , కిమ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వీరిద్దరి మధ్య ప్రత్యేక భేటీ- జరిగింది. దీనిలో కిమ్ సాయాన్ని రష్యా అధినేత అభినందించారు. ఇరువురు నేతలు కలిసి ఒకే కారులో ప్రయాణించారు. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించారు. రష్యాలోని దాదాపు 2 లక్షల జనాభా ఉన్న క్రస్క్ ప్రాంతాన్ని గతేడాది ఉక్రెయిన్ (÷ఖసశ1) దళాలు ఆక్రమించాయి. దీంతో అక్కడి ప్రజలు నగరాన్ని వీడారు. కొన్ని నెలల తరువాత ఉత్తర కొరియా దళాల సాయంతో రష్యా ఈ ప్రాంతంలో చాలా భాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకొంది. కిమ్ దాదాపు 11,000 మంది సైనికులను ఇక్కడికి పంపారు. ఈ ఏడాది జనవరిలో ఇద్దరు సైనికులను ఉక్రెయిన్ దళాలు బంధించాయి.

# కుమార్తెతో దర్శనమిచ్చిన కిమ్

## ఆమె తదుపరి కొరియా నేత అంటూ ప్రచారం

బీజింగ్,

చైనా మిలిటరీ డే పరేడ్‌కు హాజరైన ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన కుమార్తె కిమ్-జు-యే తో కనిపించారు. ఆయన వెంట తన 13 ఏళ్ల కుమార్తె కిమ్-జు-యే విదేశీ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. దీంతో కిమ్ తర్వాత పాలనా పగ్గాలు ఆమె అందుకోనున్నారనే వార్తలకు ఇది సంకేతమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రెండో ప్రపంచయుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఏర్పాటు-చేసిన ఆయుధ ప్రదర్శన, సైనిక కవాతులో కిమ్‌తో పాటు- ఆయన కుమార్తె పాల్గొంది. కిమ్ బుల్లెట్ ప్రూఫ్ రైలులో మంగళవారం బీజింగ్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. రైలు నుంచి దిగివస్తున్న సమయంలో ఆమె కిమ్ వెనక ఉన్నట్లు- అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. మొదటిసారిగా 2022లో కిమ్ తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేశారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగస్థలం వద్దకు ఆమెను వెంట తీసుకువచ్చారు. అనంతరం 2023లో మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజధాని నగరం ప్యాంగ్యాంగ్‌లో ఐసీబీఎంలు, ఇతర ఆయుధాలను ప్రదర్శించిన సమయంలో కిమ్-జు-యే కనిపించింది. నాటినుంచి పలు అధికారిక కార్యక్రమాలకు కూడా హాజరవుతోంది. ఇలా పదేపదే కుమార్తెతో ప్రత్యక్షమవడం వెనక.. భవిష్యత్తులో పగ్గాలు తన వారసులకే దక్కుతాయన్న సంకేతాలను కిమ్ పంపుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. కిమ్-జు-యే మొదటిసారి కనిపించినప్పుడు ఆమె కిమ్ 'ప్రియమైన కుమార్తె'గా అక్కడి మీడియా అభివర్ణించింది. అనంతరం గౌరవనీయమైన కుమార్తె అంటూ ప్రస్తావించింది. ఈ విశేషణాన్ని అత్యంత గౌరవనీయులకు మాత్రమే ఉపయోగిస్తారు. కిమ్ కూడా భవిష్యత్తు నాయకుడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న తర్వాతే ఆయన్ను గౌరవనీయ కామ్రేడ్‌గా పిలిచారు. ఇవన్నీ ఆమె వారసురాలన్న వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఆమె వయస్సు 13 ఏళ్లే కావడంతో.. వారసత్వ పగ్గాలు అప్పగించడానికి చాలా సమయం ఉందని ఉత్తర కొరియా వ్యవహారాలను గమనించే కొందరు నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాగా దక్షిణకొరియా నిఘా వర్గాల ప్రకారం కిమ్‌కు ముగ్గురు పిల్లలు. తొలి సంతానం కుమారుడు. కిమ్ అనంతరం ఆయనకు రెండో సంతానంగా పుట్టిన కుమార్తె కిమ్-జు-యే అధికారాన్ని చేపట్టే అవకాశం ఉందని స్థానిక అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. కిమ్ కూడా వంశపారంపర్యంగానే అధికారానికి వచ్చారు. తండ్రి కిమ్ జోంగ్-2 2011లో మరణానంతరం పగ్గాలు చేపట్టారు.

# రైతుల ప్రయోజనాలు కాపాడుతాం

## పామాయిల్ ధరల విషయంలో నష్టపోకుండా చూస్తాం

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు కేంద్ర మంత్రి లేఖ

ఏలూరు

క్రూడ్ పామ్ ఆయిల్ ధరల విషయంలో ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుంటామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై కస్టమ్ డ్యూటీ తగ్గించకుండా కొనసాగించాలని, ఆయిల్ పామ్ సాగు మరియు రైతులకు సరైన ధరలు లభించేలా చూడాలని కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ ఏలూరు ఎంపీకి కేంద్ర మంత్రి లేఖ రాశారు. ఈసందర్భంగా లేఖలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వంపై కేంద్ర మంత్రి ప్రశంసలు కురిపించారు. దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో 2.58 లక్షల హెక్టార్లలో పామ్ ఆయిల్ సాగు జరుగుతోందనీ, ఇది దేశీయంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచి, స్వావలంబన సాధించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి దోహదం చేస్తుందని కేంద్ర మంత్రి అభినందించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రోగ్రాం కింద విత్తనాలు, నాణ్యమైన మొక్కలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రాసెసింగ్ యూనిట్లు మొదలైన వాటిని అందించి ప్రోత్సహిస్తోందన్నారు. ఈ మిషన్ కింద ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో 73,794 హెక్టార్లు మాత్రమే కవరయ్యాయని, కానీ కేంద్ర ప్రభుత్వ లక్ష్యం 1.12 లక్షల హెక్టార్లని, కాబట్టి ఇంకా విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

# నా ఆరోగ్యం బాగానే ఉంది..

## పుకార్లను నమ్మకండి..

## మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్



న్యూయార్క్,

టంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేను చనిపోయానని వార్తలు వస్తున్నాయా? నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు- తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు- మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు-న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని.. అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫిషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.

# రోడ్డెక్కిన గ్రీన్‌ఫీల్డ్ భూ నిర్వాసితులు

## పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు నిర్మిం

## రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

చింతలపూడి,

గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ-, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేచర్ల వద్ద రైతులు రోడ్డెక్కారు. భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడం దారుణమని విమర్శించారు. రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గాలు లేక, తమ పంటలు తెచ్చుకునే అవకాశం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చోట్ల అండర్ పాస్ లు తగినంత ఎత్తు, వెడల్పు తో నిర్మాణం చేయకపోవడంతో గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వలన ప్రతి గ్రామం పరిధిలో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అథారిటీ- అధికారులు, రెవిన్యూ అధికారులు, భూ సేకరణ అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాల వారీగా రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పి.పాండు రంగారావు, సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వీ.ఎస్ నారాయణ తదితరులు మాట్లాడుతూ రేచర్ల ఎగ్జిట్ వద్ద రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గం లేదన్నారు. సర్వీస్ రోడ్ ఏర్పాటు- చేస్తామని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. భూసేకరణలో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. రేచర్ల నుండి లింగగూడెం వరకు ఉన్న అన్ని గ్రామాల పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే వలన అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలని కోరారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు కొనకళ్ళ రాఘవరావు, ఉప్పల శ్రీనివాసరావు, ఆది జగన్, ఆది ధర్మారావు, కెక్కిరాల ఉపేంద్ర, బులుసు సతీష్,హరికృష్ణ, చీకటి సర్వేశ్వరరావు,పర్వతనేని మురళీ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేసిన వినతి పత్రం మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు హైవే అథారిటీ- అధికారులు, రెవిన్యూ అధికారులు, కేఎంవీఎల్ రోడ్డు నిర్మాణ సంస్థ మేనేజర్ తదితరులు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన రైతులకు,ప్రజలకు వస్తున్న సమస్యలను పరిశీలించారు. రైతులు సమస్యలు ఏకరువు పెట్టారు. మా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారంటూ నిలదీశారు. ఈలోపుగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అక్కడకు చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. వినతి పత్రాలు అందజేశారు.

# కటుంబం కన్నా పార్టీయే ముఖ్యం

## కెసిఆర్ నిర్ణయంతో మరోమారు స్పష్టం

## కవిత వెనక ఎవరో ఉన్నారన్న అనుమానం

## బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి, గొంగడి సునీత

హైదరాబాద్,

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సస్పెన్షన్ వేటు- వేయడంపై ఆ పార్టీలోని సీనియర్ నేతలు సత్యవతి రాథోడ్, గొంగిడి సునీత స్వాగతించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. మూడు నెలలుగా కవిత చేస్తున్న ఆరోపణలపై తమ పార్టీ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తమ పార్టీ నాయకుడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. ఆయన నిర్ణయానికి తాము మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కవితను సస్పెండ్ చేయడంతో మహిళలు ఎక్కువగా సంతోషిస్తున్నారని పేర్కొన్నారు. కవిత తీరు బీఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని చెప్పారు. సోమవారం కవిత చేసిన వ్యాఖలతో కేసీఆర్ చాలా బాధపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టాన్ని నివారించడం కోసం కార్యకర్తలకు మనో ధైర్యం ఇవ్వడం కోసం కవితని సస్పెండ్ చేశారని వివరించారు. పార్టీకి నష్టం చేస్తే సొంత కుటుంబ సభ్యులపైన కూడా చర్యలు తీసుకుంటానని కేసీఆర్ గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. కోట్ల మంది పార్టీ కార్యకర్తల కంటే పేగు బంధం ఎక్కువ కాదంటూ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తాము ఎన్నిసార్లు చెప్పినా కవిత.. తన వైఖరిని మాత్రం మార్చుకోలేదన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద కాదని చెప్పారు. కవిత వ్యాఖ్యలు.. పార్టీ నేతలను మనోవేదనకు గురిచేశాయని చెప్పారు. కవిత వెనుక ఎవరో ఉండి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు. తమ నాయకుడి బిడ్డగా కవితంటే తమకు గౌరవం ఉందన్నారు. కానీ ఆమెకు దక్కిన గౌరవాన్ని కాపాడుకో లేక పోయిందని విచారం వ్యక్తం చేశారు. పార్టీ ఉంటే ఎంత పోతే అనడం ఏంటంటూ కవితను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. మరి నువ్వు ఉంటే ఏంటి? పోతే ఏంటి? అంటూ కవితకు సత్యవతి రాథోడ్ చురకలంటించారు. బిఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానంటే తానే వద్దనట్లు- కవిత చెప్పారని.. అలాంటి ఆమె మీద కేసీఆర్‌కు ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత తనకు తానే గొయ్యి తీసుకుందని గొంగిడి సునీత స్పష్టం చేశారు. కేసీఆర్‌ను గౌరవించినట్లే కవితను సైతం తెలంగాణ సమాజం గౌరవించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఉంది కాబట్టే కవితకు ఎంపీగా, ఎమ్మెల్సీగా పోటీ- చేసేందుకు బి ఫాం ఇచ్చారన్నారు. అది మరిచి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో అడుగు పెట్టీ-చూడండంటూ కవితకు గొంగడి సునీత సవాల్ విసిరారు. నిన్ను నిలదీసేందుకు సిద్ధంగా ప్రజలు ఉన్నారని చెప్పారు.

# తమ్మిలేరు వరద ప్రాంతాల్లో కలెక్టర్ పరిశీలన

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు హెచ్చరిక

## గట్టు పటిష్టతపై అధికారులతో ఆరా

ఏలూరు,

తమ్మిలేరు వరద దృష్ట్యా ఏలూరు రూరల్ ,అర్బన్ ప్రాంతంలోని లోతట్టు- ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ లు ఇతర సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. నగరంలోని తమ్మిలేరు నదీపరివాహక ప్రాంతమైన శనివారపుపేట కాజ్ వే, బాలయోగి వంతెన, తంగెళ్ళమూడి. వంతెన తదితర ప్రాంతాల్లో పర్యటించారు. తమ్మిలేరు వరద మూలంగా సంబంధిత పరివాహక ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు, తమ్మిలేరు వెంట ఉన్న గట్ల పటిష్టతను గురించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను వారు ప్రత్యక్షంగా తెలుసుకొనీ అధికారులకు పలు ఆదేశాలు సూచనలను జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఇటీ-వల కురిసిన భారీ వర్షాల కారణంగా తమ్మిలేరు, ఎర్రకాల్వ, గోదావరి తీర ప్రాంతాలకు, కొల్లేరు వరద ప్రభావానికి గురయ్యాయని, వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎటు-వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో గత మూడు రోజుల నుండి 89 మిల్లీమీటర్ల వర్షం కారణంగా నాగిరెడ్డిగూడెం వద్ద నీటిని విడుదల చేయడంతో తమ్మిలేరు పొంగి ప్రవహిస్తున్నదన్నారు. జిల్లాలో తమ్మిలేరు వరద కారణంగా చింతలపూడి, లింగపాలెం,పెదవేగి, చాట్రాయి, ముసునూరు మండలాలలోని గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఎర్రకాల్వ వరద కారణంగా జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం లో వరద పరిస్థితులు ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాలలో లైఫ్ జాకెట్లు-, రోప్ లు వంటివి సిద్ధం చేయడం జరిగిందని, ప్రజలెవ్వరూ వరద ఉధృతి పరిస్థితులకు వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొల్లేరు లంక గ్రామాలలో బోట్లలో ప్రయాణించవద్దని, ఈ విషయాన్నీ ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు టాంటాం ద్వారా తెలియజేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటి మట్టం రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరి, తగ్గుముఖం పట్టి, ప్రస్తుతం 41 అడుగుల వద్ద ఉందన్నారు. గోదావరి వరద ముంపు ప్రాంతంలోని ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, పాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో వరద పరిస్థితులు తగ్గుముఖం పెట్టేవరకు ప్రజలు, అధికారులు అప్రమత్తంతో ఉండాలని కలెక్టర్ చెప్పారు. గతం లాగా వరద వస్తే అందుకు తగిన విధంగా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు- సిద్ధం చేసుకోవాలన్నారు. గట్ల పటిష్టతను పరిశీలించి బలహీనమైన చోట్ల అవసరమైన ఇసుక బస్తాలు, తదితర సామాగ్రితో పటిష్టం చేయాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ఎక్కడైనా వరద ప్రవాహానికి గండి కొట్టవలసిన పరిస్థితి ఉంటే అందుకు అవసరమైన ప్రో-ల్గ÷కె-నర్ ముందుగానే అందుబాటు- లోకి తెచ్చుకోవాలని, ముంపు ప్రమాదం ఏర్పడే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. .అదేవిధంగా ఆటో ద్వారా మైక్ ద్వారా కూడా సమాచారం ముందుగానే తెలియజేయాలన్నారు. గతంలో తమ్మిలేరు వరదలను దృష్టిలో పెట్టు-కొని చర్యలు చేపట్టాలని తెలిపారు. తమ్మిలేరు రిజర్వాయర్ లో నీటిసామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తమ్మిలేరు కాలువకు సంబంధించి ఏలూరులో నాలుగు పాయింట్లు- వద్ద సంబంధిత అధికారులు 24 గంటలు పర్యవేక్షణలో ఉండి, ప్రజలెవ్వరూ వరదనీటిలో దాటకుండా చూడాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయడానికి ముందుగానే హెచ్చరికలను జారీచేయవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఇరిగేషన్ ఇంజనీర్లు తో పాటు- నగరపాలక సంస్థ ఇంజనీర్లను ఆయా 4 పాయింట్లు- లో సిబ్బందిని పర్యవేక్షణకు ఉంచాలన్నారు. సంబంధిత అధికారులు పేర్లు,ఫోన్ నెంబర్ల తో సహా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. వరద ప్రభావం దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ కెపీఎస్ కిషోర్ మాట్లాడుతూ నాగిరెడ్డి గూడెం వద్ద తమ్మిలేరు వరద నీటి విడుదల ఎపటికప్పుడు రెవెన్యూ పోలీసు అధికారులతో పాటు- ప్రజలకు సమాచారం ఇవ్వాలన్నారు. అదే సమయంలో ఆటో ద్వారా మైక్ లో వరద ప్రమాద హెచ్చరికలను ఆయా ప్రాంత వాసులకు తెలీజేయాలన్నారు. తమ్మిలేరు వరదకు సంబంధించి గతంలో సంభవించిన వరదలు, నీటి ప్రవాహాన్ని నిరోధించేందుకు గండ్లు ఏ ప్రాంతంలో చేసింది తదితర వివరాలను ఆయన ఆరా తీశారు.వీరి వెంట ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, డిఎస్పీ శ్రవణకుమార్,ఇరిగేషన్ ఎస్ఈ సి హెచ్ దేవప్రకాష్,,నగరపాలక సంస్థ కమిషనరు భానుప్రతాప్, ఏలూరు తహశీల్దారు గాయత్రి తదితరులున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# షాంఘై సదస్సులో దౌత్య విజయం !

షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్దావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్నీ ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్ష్యంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్దావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్



ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు- పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది.ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చూనిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు.ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హం.

# ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలి

## నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటు

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరిక

**విజయవాడ,**

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని, సమస్య పరిష్కారంలో ఉదాసీనతను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటు- తప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్‌ఎస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాలతో ముడిపడిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు. ఎండార్స్‌మెంట్ ఇచ్చేసి చేతులు దులుపుకుంటే సహించేది లేదని... తప్పనిసరిగా సమస్యకు సరైన విధంగా పరిష్కారం చూపాల్సిందేనని స్పష్టం చేశారు. మీ నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని, అర్జీలను సరైన విధంగా పరిష్కరించలేనంత సమయం లేదా? రోజులో ఒక్క గంట అర్జీల పరిష్కారంపై పెడితే అద్భుతమైన ఫలితాలు వచ్చి, ప్రభుత్వం ఆశించినట్లు- ప్రజల్లో సుపరిపాలనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే పలుమార్లు సూచనలు చేశానని.. ఇకపై ఉపేక్షించనని, మీ తీరు మారకుంటే నా తీరు మార్చుకుంటానని జిల్లా కలెక్టర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నూతన ఒరవడిని అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న పీజీఆర్‌ఎస్‌కు అర్జీదారుడు వారి సమస్యను నేరుగా వేదిక వద్ద ఉన్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్‌వోలను కలిసి అర్జీలను సమర్పించి వారి సమస్యలను విన్నవించుకునేవారు. ఆర్జీదారుని సమస్యను విని పరిష్కారం కోసం సంబంధిత జిల్లా అధికారులను పిలిచి ఆర్జీలను అప్పగించేవారు. ఇప్పటి నుంచి నిర్వహించే పీజీఆర్‌ఎస్ ఇందుకు భిన్నంగా కొనసాగింది. అర్జీదారుడు వారి ఆర్జీలను నమోదు చేసుకొని ముందుగా సమస్యకు సంబంధించిన జిల్లా అధికారిని కలిసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. అర్జీదారుని సమస్యపై సంబంధిత జిల్లా అధికారి అర్జీదారుడుకు ఎదురైన సమస్యకు గల మూల కారణం తెలుసుకుని సమస్య పరిష్కారం కొరకు ఇంతకు ముందు గ్రామ, మండల, డివిజన్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినదీ లేనిదీ తెలుసుకోవడంతో పాటు- సమస్య పరిష్కరించేందుకు కిందిస్థాయి అధికారులు చూపిన అలసత్వం లేదా ఇబ్బందులకు గురి చేయడం వంటి విషయాలను పరిశీలించి సమస్య పరిష్కారం ఏ స్థాయిలో చేయవలసి ఉన్నదో క్షుణ్ణంగా పరిశీలించి ఇందుకు సంబంధించి సమగ్ర వివరాలను అర్జీలో నమోదు చేసి చర్యల నిమిత్తం అర్జీదారుడు జిల్లా కలెక్టర్‌ను కలిసే విధంగా పీజీఆర్‌ఎస్‌లో మార్పులు తీసుకువచ్చారు. ఈ మార్పు వల్ల కింది స్థాయి నుండే సమస్య పరిష్కారంలో ఉన్న ఇబ్బందులు తెలుసుకోవడంతో పాటు- సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం అర్జీదారులలో కల్పించేందుకు వీలవుతోంది. కార్యక్రమంలో మొత్తం 92 అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్జీకి సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు అర్జీదారుడు చెప్పే విషయాన్ని ఓపిగ్గా వినాలని సమస్య పరిష్కారంలో కింది స్థాయిలో జరుగుతున్న జాప్యాన్ని, అలసత్వం, ఆర్జీదారుడు పడుతున్న ఇబ్బందులు వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంతవరకు జిల్లా అధికారుల స్థాయిలోనే పరిష్కారం చూపాలన్నారు. ఈ విషయంలో ఏదైనా ఇబ్బంది ఉంటే ఆర్జీలో నమోదు చేసి తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. పిజిఆర్‌ఎస్ పై ప్రజల పెట్టుకున్న నమ్మకానికి మరింత బలం చేకూర్చేలా అధికారుల పనితీరు ఉండాలన్నారు. ఇకపై ఆర్జీల పరిష్కారంలో ఎటు-వంటి జాప్యం జరిగిన అందుకు సంబంధిత జిల్లా అధికారిదే భాధ్యత వహించాల్సి ఉంటు-ందని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ- కలెక్టర్ కె.పోసిబాబు, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భూదాన్ భూములపై ఈడీ దర్యాప్తు ముమ్మరం

## 4.80 కోట్లు విలువైన ఆస్తులను జప్తు

**హైదరాబాద్,**

తెలంగాణలో సంచలనం సృష్టించిన భూదాన్ భూముల వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. అందులోభాగంగా మహమ్మద్ మునావర్ ఖాన్, అతడి భార్య ఫైకా తహాఖాన్‌కు సంబంధించిన రూ. 4.80 కోట్లు- విలువైన ఆస్తులను ఈడీ సోమవారం జప్తు చేసింది. బంజారాహిల్స్, శంషాబాద్, టోలిచౌక్‌లో ఉన్న వీరి ఆస్తులను జప్తు చేసింది. ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించడమే కాకుండా.. పత్రాలను వీరు ఫోర్జరీ చేసినట్లు- గుర్తించింది. అలాగే మహమ్మద్ మునావర్ ఖాన్‌తోపాటు- అతడిని సహకరించిన.. ప్రభుత్వ అధికారులపై సైతం మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. నాగారవం సర్వే నెంబర్ 181లో భూదాన్ భూమిని ఖాదర్ ఉనిస్సా రెవిన్యూ రికార్డులు మార్చినట్లు- ఇప్పటికే గుర్తించారు. ఈ రెవెన్యూ రికార్డులు మార్చిన భూమిని మోసపూరితంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు విక్రయించినట్లు- ఈడీ తన దర్యాప్తులో గుర్తించింది. ఇక మనీలాండరింగ్ కింద వీరిపై ఇప్పటికే ఈడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు- సమాచారం. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు- వ్యక్తులకు అప్పగించడంతో.. వారు అందులో ఎ÷-లాట్లు-గా విభజించి.. విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు-.. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో భూదాన్ భూమి వ్యవహారంలోనే గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పని చేసిన అమయ్ కుమార్‌కు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేసి పలుమార్లు విచారించింది. అలాగే అప్పటి ఎమ్మెల్యేలకు సైతం నోటీ-సులు ఇచ్చి వారిని కూడా ఈడీ విచారించింది. భూదాన్ భూముల్లో ఎవరెవరైతే ఎ÷-లాట్లు- కొనుగోలు చేశారో.. వాటిని రియల్ ఎస్టేట్ కంపెనీలకు విక్రయించారో, వారిపై ఈడీ అధికారులు దృష్టి సారించారు. అందులోభాగంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో పాతబస్తీలో ముమ్మర సోదాలు నిర్వహించారు. ప్రధానంగా పాతబస్తీలోని మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫాన్ నివాసాల్లో సోదాలు చేపట్టిన విషయం విదితమే. ఈ కేసులో ఖదీర్ ఉన్నీసా పాత్ర చాలా కీలకమని గుర్తించినట్లు- తెలుస్తోంది. ఖదీర్ ఉన్నీసా తండ్రి ఈ 50 ఎకరాల భూమిని గతంలో భూదాన్ బోర్డుకు దానంగా ఇచ్చారు. 2021లో ఈ ఖదీర్ ఉన్నీసా తన తండ్రికి వారసురాలు తానే అంటూ వచ్చి 50 ఎకరాలు తనకు బదిలీ చేయాలంటూ అర్జీ పెట్టుకుంది. ఆ వెంటనే ఆగమేఘాల మీద రెవెన్యూ అధికారులు 50 ఎకరాల భూమిని ఖదీర్ ఉన్నీసా పేరు మీద రిజిస్ట్రర్ చేశారు. ఆ సమయంలో జిల్లా కలెక్టర్‌గా అమయ్ కుమార్‌తో పాటు- కిందస్థాయి సిబ్బంది కూడా హడావుడిగా.. ఎలాంటి విచారణ జరుపకుండా ఈ 50 ఎకరాల భూమిని ఖదీర్ ఉన్నిసా పేరు మీద బదిలీ చేశారు. ఈ విషయాన్ని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఖదీర్ ఉన్నిసాతో పాటు- మరికొంత మంది 50 ఎకరాల భూమిని ప్లాట్లుగా విభజించి చాలా మందికి విక్రయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ భూములు కొనుగోలు చేసిన వారిలో.. ప్రజా ప్రతినిధులు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఉన్నారని తెలుస్తోంది. అయితే నాగారం, మహేశ్వరం ప్రాంతాల్లో భూముల రేట్లు- భారీగా ఉన్నాయి. మరో వైపు భూదాన్‌కు సంబంధించి భూములు క్రయ విక్రయాలు చేసేందుకు అవకాశం ఉండదు. ఈ క్రమంలో ఖదీర్ ఉన్నిసాకు త్వరిత గతిన భూమిని రిజిస్ట్రేషన్ చేయడం వెనక కారణాలేంటి అనే దానిపై ఇప్పటికే అధికారులు పలు మార్లు విచారణ జరిపి.. అప్పటి కలెక్టర్ అమయ్ కుమార్‌తో పాటు- మిగిలిన వారి వద్ద స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ప్రస్తుతం ఇప్పుడు ఎవరైతే ఎ÷-లాట్లు- విక్రయించారో, ఎవరైతే భూములు కొనుగోలు చేశారో వారి ఇళ్లను టార్గెట్ చేసుకుని సోదాలు కొనసాగించిన విషయం విదితమే.

# దేశ రాజధాని ఢిల్లీలో దారుణం

## ప్రసాదం కోసం సేవకుడిపై దాడి

## దుండగుల కర్రల దాడిలో మృతి

**న్యూఢిల్లీ,**

దేశ రాజధాని ఢిల్లీలో ఘోరం జరిగింది. ప్రసాదం వివాదం కారణంగా ఒకరు హత్యకు గురయ్యారు. కొందరు వ్యక్తులు.. ఆలయ సేవకుడిని అత్యంత దారుణంగా కర్రలతో కొట్టి చంపేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యారు. ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రముఖ కల్కాజీ ఆలయానికి కొందరు వ్యక్తులు దర్శనానికి వచ్చారు. సందర్శన తర్వాత ఆలయ సేవకుడు యోగేంద్ర సింగ్(35)ను ప్రసాదం అడిగారు. అడగ్గానే ప్రసాదం అందజేశాడు. మరింత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు యోగేంద్ర సింగ్ నిరాకరించాడు. దీంతో గొడవకు దిగారు. విచక్షణ మరిచిన గ్యాంగ్ కర్రలు తీసుకుని ఆలయ సేవకుడిపై దాడికి పాల్పడ్డారు. ఒక్కడిని చేసి మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. అక్కడికక్కడే యోగేంద్ర సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి. బాధితుడు ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలోని ఫత్తేపూర్ ప్రాంతానికి చెందిన యోగేంద్ర సింగ్ (35)గా పోలీసులు గుర్తించారు. గత 14 నుంచి 15 సంవత్సరాలుగా కల్కాజీ ఆలయంలో సేవాదార్‌గా పనిచేస్తున్నాడు. భక్తులకు ఆచారాలు, నైవేద్యాల విషయంలో సహాయం చేస్తుంటాడు. కానీ కొందరు దుండగులు అకారణంగా కొట్టి చంపేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. స్థానికులు బాధితుడిని ఆస్పత్రికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది.. అప్పటికే మరణించినట్లుగా వైద్యులు తెలిపారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. దక్షిణపురి నివాసి అయిన 30 ఏళ్ల అతుల్ పాండే అనే నిందితుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నట్లు- పోలీసులు పేర్కొన్నారు.

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

## సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ

## 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి

## అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

**హైదరాబాద్,**

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# ఉద్యోగ సంఘాలతో మంత్రుల చర్చలు

## ఆందోళన వాయిదా వేసుకున్న ఉద్యోగులు

**హైదరాబాద**

సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ- హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు- చేస్తామని మంత్రివర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ- అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు- ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.

# తల్లినిలా దూషిస్తారని అనుకోలేదు

## రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన

న్యూఢిల్లీ

బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో కొంతమంది ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోడీ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోడీ భావోద్వేగానికి లోనయ్యారు. చనిపోయిన తన తల్లిని కాంగ్రెస్-ఆర్జేడీ ఈ విధంగా దూషిస్తారని ఊహించలేదని అన్నారు. ఈ అవమానం తన తల్లికి మాత్రమే కాదు. బీహార్ తల్లులు, కుమార్తెలకు కూడా అవమానమని వ్యాఖ్యానించారు. మంగళవారం బీహార్ రాజ్య జీవిక నిధి సాఖ్ సహకారి సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా చేసిన ప్రసంగంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ సుమారు 20 లక్షల మంది మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్నాళ్ల క్రితం బీహార్‌లో ఆర్జేడీ-కారగ్రెస్ రాజకీయ కార్యక్రమంలో కొందరు నేతలు తన తల్లి హీరాబెన్‌ను అవమానకరంగా దూషించారని ప్రస్తావించారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# టీ20లకు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్

ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ఆస్ట్రేలియా వచ్చే ఏడాది టెస్ట్ క్రికెట్ లో బిజీ షెడ్యూల్ ను కలిగి ఉంది. ఇందులో బంగ్లాదేశ్ తో టీ20 సిరీస్, దక్షిణాఫ్రికా టూర్, న్యూజిలాండ్ తో 4 మ్యాచ్ ల సిరీస్ ఉన్నాయి. ఆస్ట్రేలియా జనవరి 2027 లో భారత్ లో 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది, ఇది %×జజ% ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ పరంగా చాలా కీలకం. తరువాత, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వేలలో %ాణ×% ప్రపంచ కప్ 2027 నిర్వహిస్తున్నారు.




ఇందులో ఆస్ట్రేలియా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి దిగుతుంది. టెస్ట్, వన్డేలకు అధిక ప్రాధాన్యతనిస్తూ స్టార్క్ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ.. "భారత క్రికెట్ జట్టుతో టెస్ట్ సిరీస్, యాషెస్, తరువాత 2027 %ాణ×% ప్రపంచ కప్. ఈ టోర్నమెంట్లలో నన్ను నేను ఫిట్ గా ఉంచుకోవడానికి, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ఇది సరైన నిర్ణయం అని నేను భావిస్తున్నాను. 2026 లో జరిగే టీ20 ప్రపంచ కప్ కోసం కొత్త బౌలింగ్ విభాగం సిద్ధం కావడానికి తగినంత సమయం ఇస్తుందని' పేర్కొన్నాడు. కీలక నిర్ణయం తీసుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌కు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ టెస్ట్ టూర్, యాషెస్ సిరీస్, 2027 %ాణ×% ప్రపంచ కప్ లను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు 35 ఏళ్ల స్టార్క్ తెలిపాడు. అతను జూన్, 2024 లో భారత్ తో చివరి టీ20 మ్యాచ్ ఆడాడు.స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ.. "ఎల్లప్పుడూ టెస్ట్ క్రికెట్ నా మొదటి ప్రాధాన్యత. నేను ఆస్ట్రేలియా తరపున ఆడిన ప్రతి టీ20 మ్యాచ్ లో ప్రతి నిమిషాన్ని ఆనందించాను. 2021 ప్రపంచ కప్ లో ఆసీస్ టైటిల్ గెలిచింది. మా జట్టు అద్భుతంగా ఉంది. ఆ సమయాన్ని మేం ఆస్వాదించాం. చాలా సరదాగా గడిపాం" అని తెలిపాడు.



# ఆసియా కప్‌లో నంబర్ వన్‌గా సూర్యకుమార్ యాదవ్..

సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. అంతకు ముందు సూర్యకుమార్ యాదవ్ నంబర్ వన్ అయ్యే ఛాన్స్ ఉంది. 2025 ఆసియా కప్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో సహా మొత్తం ఏడుగురు ఆటగాళ్లను ఓడించే అవకాశం ఉంది. టీ20 ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్ రేసు ఇది. ఇందులో సూర్యకుమార్ యాదవ్ నంబర్ 1 కావడానికి కొన్ని అడుగుల దూరంలో ఉన్నాడు.పురుషుల టీ20 ఆసియా కప్‌లో అఫ్గానిస్తాన్ బ్యాట్స్‌మన్ నజీబుల్లా జద్రాన్ అత్యధిక సిక్సర్లు (13) బాదాడు. ఈ ఆటగాడు 8 మ్యాచ్‌ల్లో 35.20 సగటుతో 176 పరుగులు కూడా




చేశాడు. ఆసియా కప్‌లో భారత్ తరపున రోహిత్ శర్మ అత్యధిక సిక్సర్లు బాదాడు. రోహిత్ 9 మ్యాచ్‌ల్లో 12 సిక్సర్లు బాదాడు. అతని తర్వాత 10 మ్యాచ్‌ల్లో 11 సిక్సర్లు బాదిన విరాట్ కోహ్లీ వచ్చాడు. టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్నాడు. 5 మ్యాచ్‌ల్లో 8 సిక్సర్లు బాదాడు. రాబోయే ఆసియా కప్‌లో అతను సులభంగా నంబర్ వన్ అవ్వగలడు. రాబోయే ఆసియా కప్‌లో సూర్యకుమార్ యాదవ్ కేవలం 6 సిక్సర్లు మాత్రమే




కొట్టాలి. అతను నంబర్ 1 అవుతాడు. అయితే, అతని పోరాటం 12 సిక్సర్లు కొట్టి రెండవ స్థానంలో ఉన్న రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు ఆసియా కప్‌లో ఆడుతున్నారు. నజీబుల్లా జద్రాన్‌కు ఆసియా కప్ కోసం ఆఫ్ఘన్ జట్టులో స్థానం లభించలేదు. కాబట్టి, సూర్య పోరాటం నేరుగా రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు లాంగ్ షాట్లు ఆడటానికి ప్రసిద్ధి చెందారు.చాలా కాలం తర్వాత తిరిగి వస్తున్నందున సూర్యకుమార్ యాదవ్‌కు ఆసియా కప్ కీలక టోర్నమెంట్. ఐపీఎల్ సమయంలో సూర్యకుమార్ యాదవ్ స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడ్డాడు. ఆ తర్వాత జర్మనీలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. సూర్య తన పూర్తి సామర్థ్యంతో ఆడితే, ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టడం అతనికి కష్టం కాదు.

# హుక్కా తాగే వాళ్లకే ధోనీ జట్టులో చోటు

## ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు

మిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై ఎప్పుడో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్ళీ వైరల్ అవుతున్నాయి. తన కెరీర్ పతనం వెనుక ధోనీ హస్తం ఉందని పఠాన్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానుల మధ్య చర్చకు దారితీస్తున్నాయి. పఠాన్ ధోనీ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆయన వ్యాఖ్యలు ధోనీని ఉద్దేశించే అన్నాడని స్పష్టంగా తెలుస్తోంది. 2009లో శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో ఇర్ఫాన్ పఠాన్,




తన సోదరుడు యూసుఫ్ పఠాన్‌తో కలిసి జట్టుకు ఒక విజయాన్ని అందించారు. ఆ మ్యాచ్‌లో 28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శన చేసి జట్టును గెలిపించారు. అలాంటి కీలక మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన తర్వాత కూడా పఠాన్‌ను జట్టు నుంచి తొలగించారు. ఈ విషయంపై ఆయన అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగారు. కిర్‌స్టెన్ రెండు




కారణాలు చెప్పారని పఠాన్ వెల్లడించాడు.కొన్ని విషయాలు నా చేతుల్లో లేవు" అని కిర్‌స్టెన్ చెప్పారని, తుది జట్టు ఎంపిక కెప్టెన్ చేతుల్లో ఉంటుందని పఠాన్ అన్నాడు. ఆ సమయంలో కెప్టెన్‌గా ధోనీ ఉన్నారని, కాబట్టి నిర్ణయం ధోనీదే అని పరోక్షంగా పేర్కొన్నాడు.జట్టుకు ఏడవ స్థానంలో బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అవసరమని జట్టు భావిస్తోందని కిర్‌స్టెన్ చెప్పారని పఠాన్ తెలిపాడు. తన సోదరుడు యూసుఫ్ పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కాగా, తాను బౌలింగ్ ఆల్‌రౌండర్‌నని, అందుకే జట్టులో ఇద్దరిలో ఒకరికే అవకాశం ఉందని పఠాన్ వివరించారు. ఈ వ్యాఖ్యలతో పాటు, ఇర్ఫాన్ పఠాన్ ఒక కీలకమైన వాక్యాన్ని జోడించారు. "ఎవరి గదిలోనో హుక్కా ఏర్పాటు చేయడం, దాని గురించి మాట్లాడటం నాకు అలవాటు లేదు. ఈ విషయం



అందరికీ తెలుసు." అని అన్నారు. ఈ వ్యాఖ్యలు ధోనీని లక్ష్యంగా చేసుకుని చేసినట్లుగా భావిస్తున్నారు. ఎందుకంటే, గతంలో ధోనీ హుక్కా తాగుతున్న వీడియోలు వైరల్ అయిన సందర్భాలు ఉన్నాయి. అలాగే, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జార్జ్ బెయిలీ కూడా ఒక ఇంటర్వ్యూలో ధోనీ సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు హుక్కా తాగుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో, హుక్కా తాగే ఆటగాళ్లకే ధోనీ జట్టులో ప్రాధాన్యత ఇచ్చేవారనే ప్రచారం కూడా సోషల్ మీడియాలో ఊపందుకుంది. ఈ వ్యాఖ్యల వల్ల ఇర్ఫాన్ పఠాన్ కెరీర్ అద్భుతంగా ఉన్న సమయంలోనే ముగిసిపోయిందని, మంచి ప్రదర్శన చేసినా జట్టులో చోటు దక్కలేదని అభిమానులు అంటున్నారు. పఠాన్ 2003లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టి, 2007 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును కూడా గెలుచుకున్నారు. కానీ, 2009 తర్వాత అతని కెరీర్ క్రమంగా క్షీణించి, 2020లో రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ పాత వ్యాఖ్యలు ఇప్పుడు తిరిగి వైరల్ కావడంతో క్రికెట్ వర్గాల్లో మళ్ళీ చర్చ మొదలైంది. సౌరవ్ గంగూలీ కెప్టెన్సీలో టీమిండియా తరపున అరంగేట్రం చేసిన ఇర్ఫాన్ పఠాన్ 29 టెస్టులు, 120 వన్డేలు, 24 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 2007 టీ20 ప్రపంచ కప్ గెలవడంలో ఇర్ఫాన్ పఠాన్ కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత భారత టీ20 జట్టులో అతనికి పెద్దగా అవకాశం రాలేదు.

# ఉద్యానపంటలతో పాటు పశుపోషణ

### ఉపాధిహామీ పథకం జోడింపుతో ఆదాయం

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,**

ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉచితంగా పండ్ల, పూల మొక్కల సాగును చేపట్టవచ్చని, ఉద్యాన పంటలతో రైతులకు సుస్థిర ఆదాయాలు లభిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. చందర్లపాడు మండలం, ముప్పాళ్ల గ్రామ రైతు నాగేశ్వరరావు ఉపాధి హామీ పథకం కింద ఎకరా విస్తీర్ణంలో వేసిన తైవాన్ జామ తోటను కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి సందర్శించారు. మొత్తం 444 మొక్కలు వేయగా.. పథకం కింద మొదటి ఏడాది రూ. 1,26,110, రెండో ఏడాది రూ. 60,707, మూడో ఏడాది రూ. 64,407 మొత్తం రూ. 2.51 లక్షల సాయం అందుతుంది. గుంతలు తవ్వేందుకు మార్కింగ్ చేసింది మొదలు.. మొక్కల కొనుగోలుకు, రవాణాకు, నాటడానికి, సంరక్షణకు ఇలా వివిధ పనులకు ఆర్థిక సహాయం అందుతుంది. ఉపాధి పథకం ద్వారా ఈ పంట వేసినందుకు చాలా ఆనందంగా ఉందని.. రెండో ఏడాది నుంచి ఆదాయం రావడం మొదలవుతుందని, ఏడాదికి రూ. 2 లక్షల నుంచి రూ. 2.50 లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతుల క్షేమం, సంక్షేమానికి ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని.. స్వర్ణాంధ్ర సాధనకు వ్యవసాయ, అనుబంధ రంగాల జీవీఏలో ప్రగతి కీలకమని, ఈ నేపథ్యంలో ఉద్యాన పంటలతో పాటు- పశు పోషణను ప్రోత్సహిస్తున్నట్లు- వివరించారు. జిల్లాలో ఈ ఏడాది నాలుగు వేల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగును లక్ష్యంగా నిర్దేశిరచుకోగా దాదాపు లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని.. పొలం పిలుస్తోంది కార్యక్రమాల ద్వారా సలహాలు సూచనలు అందించడంతో పాటు- అన్ని విధాలా చేయిపట్టి నడిపించడం జరుగుతోందన్నారు. అగ్రీ టెక్‌పైనా అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి మోజులో కట్టుకున్న భర్త హత్య

### తరవాత కూతురును కడతేర్చిన రాకాసి

### పోలీసుల విచారణతో గట్టురట్టు

భూపాలపల్లి, ప్రియుడి మోజులో పడి భర్త, కూతురిని కసాయి తల్లి హత్య చేసి అడ్డంగా దొరికిపోయింది. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో జరిగింది. తొలుత భర్తను చంపి తప్పించుకుంది. అయితే కూతురుకు తెలుస్తుందనే ఉద్దేశ్యంతో ఆమెను కూడా మట్టుబెట్టాలని చేసిన ప్లాన్ బెడిసి కొట్టింది. ఈ క్రమంలో కూతురును చంపి అడవిలో కూతురు మృతదేహం పడేసి చుట్టూ క్షుద్రపూజలు చేసినట్లు- నమ్మించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వడితల గ్రామంలో కవిత అనే మహిళ తన భర్త, కూతురు వర్షిణితో కలిసి ఉంటు-ంది. భర్త పక్షవాతంతో బాధపడుతుండగా అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో వివాహేతర సంబంధం పెట్టు-కుంది. ఈ వివాహేతర సంబంధం గురించి తెలుస్తుందని భర్తను జూన్ 25న చంపి వ్యాధితో చనిపోయాడని నమ్మించి అంత్యక్రియలు చేసింది. ??వివాహేతర సంబంధం విషయం కూతురికి కూడా ఎలాగైనా తెలుస్తుందని ప్రియుడితో కలిసి వర్షిణి(22)ని కసాయి తల్లి కూడా కడతేర్చింది. కూతురు మృతదేహాన్ని భూపాలపల్లి - కాటారం జాతీయ రహదారికి పక్కన అడవిలో పడేసింది. అనంతరం మృతదేహం చుట్టూ నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చల్లి ఆధార్ కార్డు పెట్టి నరబలిలా నమ్మించింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహం వద్దకు చేరుకొని కవితను అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించడంతో నిజాలు ఒప్పకుంది.

# ఓటేస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ అన్నారు

### యూరియా బస్తా కూడా ఇవ్వలేక పోతున్నారు

### రెండేళ్లుగా రైతులకు వరుస ఎరువుల కష్టాలు

### ఉల్లి ధరలు పతనమైనా పట్టించుకోవడం లేదు

### మార్కెట్ స్థిరీకరణ డబ్బులు ఏం చేశారు

### ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు



**అమరావతి,**

చంద్రబాబూ.. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ- అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు.. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత, రైతుల అవస్థలపై ఆయన ట్వీట్ చేస్తూ.. చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు- రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ? అన్నారు. ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ మీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం' అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. ప్రభుత్వం నుంచి కిందకు వెళ్లిన ఎరువులను మీ పార్టీ నాయకులే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటు-న్నారు. మరో వైపు ప్రైవేటు- వ్యాపారులు నల్లబజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేసి, బస్తా యూరియా రేటు- రూ.267లు అయితే, దీనికి మరో రూ.200లు అధికంగా అమ్ముకుంటు-న్నారు. అక్రమ నిల్వలపై తనిఖీల్లేవు, ఎవ్వరిమీదా చర్యల్లేవు. ఆఈఃూలకు, ఇఔలకు సరైన కేటాయింపులు లేవు. దీనికి కారకులు మీరేకదా చంద్రబాబూ.. మా హయాంలో ఆర్‌బికెల 12 లక్షల టన్నుల ఎరువులను రైతుల వద్దకే స్లపైచేశాం. మార్కెట్ రేటు- కన్నా రూ.50ల తక్కువ రేటుకు రైతుకు అందించగలిగాం. మీరెందుకు ఆపని చేయలేకపోతున్నారు చంద్రబాబుగారూ? ఎందుకంటే బ్లాక్ మార్కెట్‌ల నుంచి మీ కొచ్చే కమిషన్లకోసం కాదా?అన్నారు. మరో వైపు పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు లబోదిబోమంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును ఆదుకోలేదు. క్వింటా ఉల్లి సగటున క్వింటాలుకు రూ.400-500లకు క్షీణించినా పట్టించుకునే నాథుడే లేడు. మరోవైపు ఇదే ఉల్లిని బహిరంగ మార్కెట్లో కిలో రూ.35లకు పైగా అమ్ముతున్నారు. మా ప్రభుత్వ హయాంలో ఉల్లి క్వింటా రూ.4వేల నుంచి రూ.12వేలు అమ్ముడయ్యేది. అంటే కేజీ రూ.40 నుంచి, రూ.120 దాకా రైతులు అమ్ముకున్నారు. ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని గిట్టు-బాటు- ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు, 9,025 టన్నులను ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడ్డాం. చీనీ ధర కూడా ఇప్పుడు మీ హయాంలో పడిపోయి టన్ను రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే పలుకుతోంది. మా హయాంలో టన్నుకు కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.1లక్ష ధర రైతులకు లభించింది. కోవిడ్‌లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టి ఒక ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు ఇంత సంక్షోభం వచ్చినా చంద్రబాబుగారూ మీరు పట్టించుకోవడంలేదు. నిద్ర నటించేవాళ్లని ఎవరైనా లేపగలరా?' అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మేం ఏర్పాటు- చేసిన ధరలస్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు- ఖర్చుచేసి మేం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ- అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు- రైతులకు ఎరువుల కష్టాలే. ఏ సీజన్‌లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్‌లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్(పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసంచేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మేం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా, రైతులకు పెట్టు-బడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు- పొడిచారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. అదికూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటు-ంబాలకు ఎగ్గొట్టారు. అందుకే బాబు ష్యూరిటీ-, మోసం గ్యారంటీ-' అంటూ వైఎస్ జగన్ ఎండగట్టారు.

# రాజధానిలో ఉద్యోగుల నివాసాలు

### పరిశీలించిన మంత్రి నారాయణ

**అమరావతి,**

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం నేలపాడులో నిర్మాణంలో ఉన్న నాలుగవ తరగతి, గెజిటెడ్ అధికారుల గృహసముదాయాల నిర్మాణ పురోగతిని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ బుధవారం పరిశీలించారు. ఇనుప నిచ్చెన మీదుగా బిల్డింగ్ పైకి చేరుకొని స్లాబ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇంజినీర్లతో పనుల పురోగతి గురించి మాట్లాడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణంలో 13 వేల మంది కార్మికులు ప్రస్తుతం పని చేస్తున్నారని, మరికొంత మంది వచ్చే అవకాశం ఉందని అన్నారు. అధికారుల కోసం ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని, 720 ఫ్లాట్లు- సిద్ధమవుతున్నాయని చెప్పారు.



కొన్ని ప్లాట్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని,మరికొన్ని నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. నవంబర్ చివరకు నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. అన్ని నిర్మాణాలు పూర్తయిన తర్వాతే అధికారులకు భవనాలు అందచేస్తామన్నారు. రాజధానిపై కొందరు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, అమరావతి గ్రాఫిక్స్ అంటే ప్రజలు క్షమించరని అన్నారు. అమరావతి చాలా సేఫ్ సిటీ-.. అనుమానం లేదన్నారు. అబద్ధాలు చెప్పేవారు రాజధానికి వచ్చి నిర్మాణాల పురోగతిని చూడాలన్నారు. ఎవరెన్ని చెప్పినా చెప్పిన మాట ప్రకారం మూడేళ్ళలో రాజధానిని నిర్మిస్తామన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక







# గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి


బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్ఐలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్ట్‌లు వెలువెడుతున్నాయి.ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి షీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు- చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయమన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందించారు.



# పవన్ బర్త్‌డే మ్యాషప్ వీడియో అదుర్స్

అభిమానులతో పాటు భక్తులను కూడా సొంతం చేసుకున్న ఏకైక హీరో పవన్ కల్యాణ్. ఈ మాట ఇప్పటికే ఎంతోమంది సెలబ్రిటీలు పలు సందర్భాల్లో చెప్పారు. పవర్ స్టార్ పుట్టినరోజు కావడంతో సోషల్ మీడియా కళకళలాడుతోంది. ఈ సందర్భంగా ఆయనకు సంబంధించిన స్పెషల్ మ్యాష్‌అప్ వీడియో ఆకట్టు కుంటోంది. 'ఈశ్వరా.. పవనేశ్వరా..' అంటూ ప్రారంభమైన ఈ వీడియోలో ఆయన సినీ జీవితంతో పాటు- రాజకీయ రంగంలోని ఒడుదొడుకులను కూడా చూపారు. పవన్ ఎమోషనల్ డైలాగులు.. ఆయన స్పీచ్‌లు అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.




# పవన్‌కు నటి రాశీఖన్నా విషెస్

## ఉస్తాద్ మూవీ స్టిల్‌తో అభినందనలు

ఓ వైపు యాక్టర్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుని.. మరోవైపు జనసేన పార్టీ చీఫ్‌గా, ఏపీ డిప్యూటీ- సీఎంగా సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణం కొనసాగిస్తున్నారు పవన్ కల్యాణ్. మంగళవారం పుట్టినరోజు జరుపుకుంటున్న పవన్ కల్యాణ్‌కు అభిమానులు, ఫాలోవర్లు, కోస్టార్లు పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. హరీష్ శంకర్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ కల్యాణ్‌తో తొలిసారి పని చేసే అవకాశం కొట్టేసిన రాశీఖన్నా తన కోస్టార్‌కు బర్త్ డే విషెస్ తెలియజేసింది.




# అనిరుధ్ చేతుల్లోకి ఖైదీ-2 సంగీతం

తమిళ హీరో కార్తీ, తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ ఖైదీ . 2019లో విడుదలైన ఈ చిత్రం కార్తీ కెరీర్‌లో మంచి విజయాన్ని నమోదు చేసింది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడు రాబోతుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. కూలీ సినిమా విడుదల తర్వాత ఖైదీ 2 ఉండబోతుందని దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఇప్పటికే ప్రకటించాడు. దీంతో త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ సినిమా సంగీత దర్శకుడికి సంబంధించిన ఒక విషయం ప్రస్తుతం హాట్‌టాప్‌కిగా మారడంతో పాటు- అభిమానులలో అందోళనకి గురిచేస్తుంది. ఇంతకీ ఆ విషయం ఏమిటంటే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. తన తదుపరి సినిమాలన్నింటికీ అనిరుధ్ రవిచందర్‌తోనే కలిసి పనిచేస్తానని సంచలన ప్రకటన చేశాడు. అనిరుధ్ రిటైర్ అయ్యేంతవరకు మరొకరితో పనిచేయబోనని లోకేష్ తెలిపాడు.



# మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి

హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు హీరోయిన్‌లకు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం -టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు- తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది.



# చిట్యాల హై స్కూల్ మాజీ ఎఫ్ఎసి హెచ్ఎం పై వేటు

## సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డి.ఈ.ఓ

**చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)**

నల్గొండ జిల్లా చిట్యాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ ఎఫ్ఎసి హెచ్ ఎం గోగికారి మాధవి నీ విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేశారు. గతంలో నిధుల దుర్వినియోగం పై వచ్చిన ఆరోపణల రిత్య ఆమెను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి బుధవారం తెలియజేశారు. ఈ మేరకు ఆయన పంపిన సస్పెన్షన్ ఉత్తర్వులను ఎంఈఓ పి సైదా నాయక్ విలేకరులకు అందజేశారు. గతంలో చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోగికారి మాధవి ఎఫ్ఎసి హెచ్ఎం గా విధులు నిర్వర్తించిన సమయంలో చిట్యాల పాఠశాలకు మంజూరైన పీఎం శ్రీ నిధులు ఆరున్నర లక్షలకు పైగా దుర్వినియోగం చేశారని, అట్టి నిధుల ఖర్చుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించడం లేదని, అలాగే పాఠశాలకు అనుమతి లేకుండా గైర్హాజర్ కావడం వంటి ఆరోపణలు రావడంతో విద్యార్థి సంఘాలు నిరసన వ్యక్తం చేయడమే కాకుండా డిఇఓ కు ఫిర్యాదు చేశారు. దింతో డీఈవో బిక్షపతి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి మరియు మండల విద్యాధికారుల ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. విచారణ నిమిత్తం వచ్చిన అధికారులకు సహకరించకుండా వారిని దూషిస్తూ దాడి చేసేందుకు ప్రయత్నించడంతో డివో ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ఆమెపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో ఆమెను సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు.

# ఉచిత శిక్షణ

**సూర్యాపేట (అక్షర కలం ) ప్రతినిధి :**

నల్గొండ శివారులోని %ూదీ×% గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ పురుషులకు ఏసి, ఫ్రిడ్జ్ మెకానిక్ లో ఉచిత శిక్షణ అందిస్తున్నామని సంస్థ సంచాలకులు రఘుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.శిక్షణ కాలంలో ఉచిత వసతి భోజనం కల్పిస్తామన్నారు. పదవ తరగతి పాసైన 18 నుండి 45 సం. లోపు నల్గొండ, సూర్యాపేట, యదాద్రి భువనగిరి జిల్లాల వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గలవారు సంస్థ ఆఫీసులో సెప్టెంబర్ 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని, 9701009265 సంప్రదించాలన్నారు.

# ప్రధాని మోడీ మాతృమూర్తిపై ఇండియా కూటమి నేతల వ్యాఖ్యలు సరికాదు -డాక్టర్ దాసి నాగరాజు

**-కుత్బుల్లాపూర్, అక్షరకలం, సెప్టెంబర్ 03**



బీహార్ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో భారత ప్రధాని మోడీ మాతృమూర్తి స్వర్గీయ హీరబెన్ పై ఆర్జెడి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఏమాత్రం సరికాదని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. మహమ్మద్ రిజ్వీ చేసిన అనుచిత వ్యాఖ్యలను బిజెపి ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్రం తరఫున ఖండిస్తున్నట్లు దాసి నాగరాజు తెలిపారు. మహమ్మద్ రిజ్వితో పాటు అతని అనుచరులపై పూర్తిగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ది మార్నింగ్ కన్సల్టెన్సీ సంస్థ చేపట్టిన సర్వేలో ప్రపంచ దేశాల్లో 70 శాతం మంది అధ్యక్షులు, ప్రజలు సైతం భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనను హర్షించారని తెలిపారు. ప్రధాని మోడీపై ఇండియా కూటమి నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిజెపి నాయకులు ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇండియా కూటమి నేతలకు మద్దతు తెలుపుతున్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటులో మోడీకి క్షమాపణ చెప్పాలని డాక్టర్ దాసి నాగరాజు డిమాండ్ చేశారు.

# సైబర్ నేరాలు,డ్రగ్స్ , ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, మైనర్ డ్రైవింగ్,పై అవగాహన




**సూర్యాపేట,సెప్టెంబర్ 3 (అక్షర కలం ):**

ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సూర్యాపేట %ఞూ% ప్రసన్న కుమార్ గారి సూచనలతోసూర్యాపేట షీ టీం %ూ×% నీలిమ గారుమాట్లాడుతూ చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలుర మైనారిటీ స్కూలు, దురాజపల్లి లో డ్రగ్స్, సైబర్ నేరాలు, ర్యాగింగ్, మైనర్ డ్రైవింగ్, పోక్సో పైన, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదిలి సూర్యాపేట షి టీమ్ %ూ×% గారు మాట్లాడుతూ షి టీమ్స్ డ్రగ్స్, సైబర్ నేరాలు, పోష్ యాక్ట్ 2013, పోక్సో, మైనర్ డ్రైవింగ్ , ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారుప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, గంజాయి కి అలవాటు పడవద్దని తెలిపారు .అత్యవసర పరిస్థితుల్లో 100 కి కాల్ చేయాలని మరియు షి టీమ్ నెంబర్ 8712686056 కి కాల్ చేయాలని అన్నారు సైబర్ మోసాలపై 1930 లిటోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గారు వినోద,విద్యార్థులు మరియు కాలేజ్ బోధన సిబ్బంది షి టీమ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి పూజల్లో పాల్గొన్న పుప్పాల భాస్కర్

**కుత్బుల్లాపూర్, అక్షరకలం సెప్టెంబర్ 03**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ మార్కెట్లో సీనియర్ నాయకులు తాటి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి 25వ నవరాత్రి వార్షికోత్సవాలకు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఐదువేల మందికి ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పుప్పాల భాస్కర్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సంఘం అధ్యక్షులు బసవరాజు, కమిటీ సభ్యులు తాటి నరహరి, శశి గౌడ్, లక్ష్మణ్ మూర్తి, పివిఆర్ కుమార్, ముకుందరావు, అవినాష్ చౌదరి, ప్రసాద్ నాయుడు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీకి ఏర్పాట్లు.

## జీపీఓ అభ్యర్థుల కోసం ఉచిత బస్సుల ప్రత్యేక అధికారులు నియామకం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**అక్షరకలం, సెప్టెంబర్ 3 సంగారెడ్డి ప్రతినిధి :**




రాష్ట్ర వ్యాప్తంగా జీపీఓ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ హైటెక్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నారు. హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లకు రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౦- అభ్యర్థులు హైదరాబాద్‌కు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జిల్లాల వారీగా ఎంపికైన అభ్యర్థులకు ముందుగానే సమాచారం అందించి, సమయానికి హైటెక్స్‌కు చేర్చాలని ఆదేశించారు. నియామక కార్యక్రమానికి సంబంధించి సంబంధిత జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులకు కూడా సమాచారం ఇవ్వాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురీ, డిఆర్ఓ పద్మజారాణి, కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ పాల్గొన్నారు.

ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ౦- సంగారెడ్డి జిల్లా నుంచి మొత్తం 239 అభ్యర్థులు ఎంపికైనట్లు వివరించారు . ఇందులో స్థానిక కోటా కింద 209, స్థానికేతర కోటా కింద 10 పోస్టులు కేటాయించగా, అదనంగా 20 పోస్టులను మెదక్ జిల్లాకు అలాట్మెంట్ చేసినట్లు వివరించారు. అభ్యర్థుల రవాణా సౌకర్యం కోసం ఉచిత బస్సులు, లైజన్ అధికారులను, పోలీస్ సిబ్బందిని నియమిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు మధ్యాహ్నం 2 గంటలలోపు హైటెక్స్‌కు చేరుకోవాలని సూచించారు.

# అంగన్‌వాడీలకు సకాలంలో రేషన్ పంపిణీ

## గుడ్లు, కిట్లు, పాలు నాణ్యంగా ఉండాల్సిందే

## జాయింట్ కలెక్టరు ఆదేశం.

**ఏలూరు,¬**

: ప్రాజెక్ట్ స్థాయిలో అంగన్వాడి కార్యకర్తలు, లబ్దిదారులకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, సకాలంలో డెలివరీ మరియు జవాబు దారీతనం ఉండేలా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ , సిడిపివోలను జాయింట్ కలెక్టరు ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం బాల సంజీవని కార్యక్రమాలపై జిల్లా స్థాయి ,ఐ.టి.డి.ఎ. స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ– సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్, జాయింట్ కలెక్టర్ చాంబర్ లో నందు జాయింట్ కలెక్టర్ , ఎస్ఎన్పి కమిటీ– చైర్ పర్సన్ పి.దాత్రిరెడ్డి వారి అధ్యక్షతన జరిగింది. గుడ్లు, కిట్లు, పాల సరఫరా స్థితి,నాణ్యతనను సమీక్షించారు. ప్రతీ నెలా గుడ్లు, బాల సంజీవని కిట్లు– మరియు పాల మూడు గోడౌన్ లను పి.డి., మరియు సి.డి.పి.ఓ.లు సందర్శించి, సందర్శన రిమార్కులను గోడౌన్ నందు ఉంచిన రిజిష్టర్ నందు నమోదు చేయాలన్నారు. సరఫరా చేయబడిన కోడిగుడ్ల కలర్ స్టాంపింగ్ కలిగి ఉండాలని, సాంద్రత, తాజాదనం తెలుసుకొనుటకు కోడిగుడ్లను నీటిలో వేసి నాయిడ నిర్ధారించాలన్నారు. పాలు, బాలసంజీవని కిట్లు– ప్యాకింగ్, ఆహార భద్రత మరియు ప్రమాణాల నిబంధనల ప్రకారము ఉండాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేయబడిన కలర్ కోడ్ స్టాంపు లేని కోడి గుడ్లను అంగన్వాడి కార్యకర్తలు స్టాకు తీసుకునే క్రమంలో తిరస్కరించాలన్నారు. ఐ.టి.డి.ఎ. పివో చిన్న సైజు గుడ్లు సరఫరా అవుతున్నాయని జాయింట్ కలెక్టర్ వారి దృష్టికి తేగా ఈ విషయమై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ప్రతి గుడ్డు 50 గ్రా.లు. బరువు ఉండాలని , మరియు వేయింగ్ మిషన్ లు లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంటు– వారు సీల్ వేసిన మిషన్లు మాత్రమే కోడి గుడ్డు బరువు ప్రమాణాలను నిర్దేశిరచటానికి వాడాలని దిశ నిర్దేశాలు జారీ చేసారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు సి.డి.సి.ఓ.లు తప్పనిసరిగా ప్రతీ అంగన్వాడి సెంటర్ ను సందర్శించాలని, ఆహార పంపిణీ మార్గ దర్శకాలను, నాణ్యతా ప్రమాణాలను సందర్శన సమయంలో పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ఐసీడీఎస్ పిడి పి.శారద, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరామమూర్తి, డిఎస్ వో విల్సన్, సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

సినిమా న్యూస్

# పవన్ బర్త్‌డే సందర్భంగా అభినందనలు

## అన్న చిరుతో సహా

## సినీ ప్రముఖులు విషెష్

పవర్‌స్టార్‌గా సినీ రంగంలో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. ఉప ముఖ్యమంత్రిగా ప్రజా సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు పవన్ కల్యాణ్. సామాన్యులే కాదు.. సినీ ప్రముఖులు సైతం పవన్‌కు అభిమానులే. సెప్టెంబర్ 2 ఆయన పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఆయన అప్‌కమింగ్ సినిమా పోస్టర్లు సందడి చేస్తుండగా.. స్టార్స్ ఆయనకు విషెస్ చెబుతున్నారు. 'దీర్ఘాయుష్మాన్ భవ..' అంటూ చిరంజీవి ఓ అరుదైన ఫొటోతో పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చలనచిత్ర రంగంలో అగ్ర నటుడిగా, ప్రజా జీవితంలో జనసేనానిగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న కళ్యాణ్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా సేవలో నువ్వు చూపుతున్న అంకితభావం చిరస్మరణీయం. ప్రజలందరి ఆశీస్సులతో, అభిమానంతో నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు మార్గదర్శకుడిగా నిలవాలని ఆశీర్వదిస్తున్నాను. దీర్ఘాయుష్మాన్ భవ అని చిరంజీవి తమ్ముడిని ఆశీర్వదించారు. మన పవర్ స్టార్, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ అల్లు అర్జున్ విషెస్ తెలిపారు. నాకు పట్టుదల నేర్పించి.. నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన నా గురువుకు జన్మదిన శుభాకాంక్షలు. హ్యాపీ బర్త్‌డే కల్యాణ్ మామ అంటూ సాయి దుర్గ తేజ్ విషెస్ తెలిపారు. మీరు లక్షల మందికి స్ఫూర్తి. నిజమైన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ దర్శకుడు జ్యోతి కృష్ణ అభినందించారు. తాను ఒక యోగి, ఒక త్యాగి, నూటికి ఒక్కడు కాదు.. కోటికి ఒక్కడు. అతను అక్కడి అమ్మాయికి ఇక్కడి అబ్బాయి కాదు, ఎక్కడున్నా నేను మీకోసం అంటూ ముందడుగు వేసే వకీల్ సాబ్. తానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కల్యాణ్. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అని పరుచూరి గోపాలకృష్ణ ప్రకటించారు. చరిత్రలో ఒకే ఒక్కడు. కోట్ల మంది గుండెల్లో ఆశాజ్యోతిగా మారిన మహోన్నత వ్యక్తి పవన్ కల్యాణ్. మీ పుట్టుకే ఒక అద్భుతం. హ్యాపీ బర్త్‌డే మై బాస్. మీరు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా, మహోన్నతంగా ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ బండ్ల గణేశ్ శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ గారు.. మీ నిస్వార్థ స్వభావాన్ని ప్రత్యక్షంగా చూస్తూ పెరిగినందుకు నేను నిజంగా అదృష్టవంతుడిని. మీ ప్రయాణం నాకే కాదు..లక్షల మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది. మీరు మరింత ఉన్నతస్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నా అంటూ రామ్ చరణ్ శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్‌డే మై డియర్ ఫ్రెండ్ పవన్ కల్యాణ్. మీరు చేసే ప్రతి పని మీకు ఆనందాన్ని, విజయాన్ని ఇవ్వాలని వెంకటేశ్ అన్నారు. ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ సందర్భంగా లొకేషన్‌లో డైరెక్టర్ హరీష్ శంకర్, పవన్ కల్యాణ్‌తో సీన్ గురించి డిస్కషన్ చేస్తున్న స్టిల్‌ను షేర్ చేసింది. పవన్ కల్యాణ్ సార్ మీ బలం, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో మీ ప్రయాణం మిలియన్ల మందికి స్ఫూర్తిని అందిస్తూనే ఉంది. ఈ ఏడాది మీరు మరింత ఆయురారోగ్యాలతో ఉండాలని.. మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నానని క్యాప్షన్ పెట్టింది రాశీఖన్నా. ఇప్పుడీ స్టిల్ సినిమాపై క్యూరియాసిటీ– పెంచుతూనే.. మరోవైపు నెటిజన్ల అ–టె–న్షన్‌ను తనవైపునకు తిప్పుకుంటోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నాకీలక పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే చాలా క్రితం రిలీజ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ–. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ ÷–టసైల్ ఆఫ్ మ్యానరిజంతో సాగుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. గబ్బర్ సింగ్ కాంబోలో రాబోయే సినిమా ఎలా ఉండబోతుందో మరోసారి గ్లింప్స్‌తో హింట్ ఇచ్చేశాడు హరీష్ శంకర్.

# కుటుంబం కన్నా పార్టీ ముఖ్యమని చాటిన కెసిఆర్

## పార్టీ ఎమ్మెల్యేలు వివేకానంద, పల్లాల స్పందన

**హైదరాబాద్,**

ఎమ్మెల్సీ కవిత పనులవల్ల బిఆర్ఎస్ పార్టీకి నష్టం జరుగుతోందని గుర్తించారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా మని అన్నారు. వివేకానంద మీడియాతో మాట్లాడుతూ.. పార్టీకి నష్టం చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని నిర్ణయం తీసుకున్నారని, తప్పు చేస్తే కుటుంబసభ్యులనైనా సహించనని కెసిఆర్ గతంలోనే చెప్పారని తెలియజేశారు. కన్న బిడ్డ కంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని, పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని వివేకానంద పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల నిర్ణయం మేరకే ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడిన చర్యలు తప్పవని.. కూతురైన, బంధువువైనా సరే.. పార్టీ శ్రేయస్సే కేసీఆర్‌కు ముఖ్యమని తేల్చి చెప్పారు. ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పందించారు. కవిత కాంగ్రెస్ పార్టీ ఉచ్చులో పడి బీఆర్ఎస్ సీనియర్ నాయకులపై బాధ్యత రహితమైన ప్రకటనలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రాంతీయ పార్టీలలో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటని విమర్శించారు. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలలో చిచ్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతినకుండా కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని.. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. నేత కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. గత కొద్ది రోజులుగా కవిత ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నందున ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం, పార్టీ కీలక నేతలకు వ్యతిరేకంగా మాట్లాడటంతో కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు– ప్రకటనలో పేర్కొన్నారు. కవిత సస్పెండ్‌ను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ స్వాగతిస్తున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. కొంతకాలంగా పార్టీకి నష్టం కలిగించేలా కవిత వ్యవహరిస్తున్నారన్నారు. కవిత సస్పెన్షన్ విషయంలో పార్టీ సరైన నిర్ణయం తీసుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ తన కుమార్తె కవిత కంటే పార్టీ భవిష్యత్తు ముఖ్యమని సందేశం ఇచ్చారన్నారు. అయితే కవిత చేస్తున్న ఆరోపణలను ఎవరూ విశ్వసించరని గుర్తు చేశారు. కష్ట కాలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉండాల్సిన కవిత శత్రువులకు చేయూత నివ్వడంతో తమ మనసులు బాధిస్తున్నాయని బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కవిత ప్రభావం ఏమీ ఉండదంటూ ఆయన జోస్యం చెప్పారు.

# రెవెన్యూ సేవలు ప్రజల చెంతకు వెళ్లేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట సెప్టెంబర్ 3 అక్షర కలం :**




బుధవారం ఆయన ఆర్డీఓ లతో, తహసీల్దార్లతో వెబ్ ఎక్స్ ద్వారా భూ భారతి, ప్రజవాణి ఆర్జీలు, ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక సరఫరా, మీసేవ సర్టిపికెట్ల పెండింగ్ పై సమావేశం నిర్వహించారు.భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఆర్జీలపై రెవెన్యూ డివిజనల్ వారీగా సమీక్షిస్తూ చాలా రోజులుగా పరిష్కారం కానీ భూ సమస్యల కై భూ భారతి చట్టం రూపొందిచటం జరిగిందని, ఒకవేళ తిరస్కరణకు గురైన ఆర్జిలకు సరైన కారణాలతో వివరించాలని సూచించారు. ఆర్ఎస్ ఆర్ అదనపు నమోదులు ఉన్న సర్వే నెంబర్లను గ్రామాల వారీగా గుర్తించి, రికార్డులు పరిశీలించి,క్షేత్రస్థాయి పర్యటన చేసి భూమిలేని రైతులకు నోటీసులు జారీ చేసి తొలగించాలని అదేవిధంగా ఎవరికైతే ఆన్లైన్లో నమోదు కావాలో వారి పేర్లు నమోదు చేయాలని సూచించారు .రాష్ట్ర స్థాయి ప్రజావాణి, జిల్లా ప్రజావాణి లలో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. ఎక్కడో మారూముల ప్రాంతం నుండి జిల్లా కేంద్రానికి వచ్చి వారి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో ఆశతో వచ్చి అర్జీలను సమర్పిస్తున్నారని అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెవిన్యూ అధికారులు రైతులకు సహాయపడే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.స్లాట్ బుక్ చేసిన లబ్ధిదారులు కి ఆ రోజే రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఒకవేళ తహసిల్దార్ అందుబాటులో లేకపోతే డిప్యూటీ తహసీల్దార్ కు ఇన్చార్జి ఇవ్వాలని, తహసిల్దార్ కార్యాలయంలో రోజువారి రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఒక రిజిస్టర్ నిర్వహించాలని, ఆయన గానీ,ఆర్డీవోలు గాని తనిఖీలు చేసినప్పుడు అట్టి రిజిస్టర్ ని పరిశీలించడం జరుగుతుందని అన్నారు.పలు ప్రభుత్వ అభివృద్ధి పనులకు కావలసిన భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని,అలాగే హైకోర్టు సివిల్ కోర్టు లోకాయుక్త హెచ్ఆర్సి లకు సంబంధించిన కోర్టు కేసు లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మీసేవ ద్వారా చేసుకున్న ఆదాయ, కుల ధ్రువీకరణ, రెసిడెన్సి లాంటి సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడే ఆమోదం తెలపాలని సూచించారు. పేదవాని సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని వాటి నిర్మాణం కొరకు ఇసుక ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది కాబట్టి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపీడీవోలను సమన్వయం చేసుకుంటూ, పంచాయతీ సెక్రెటరీ ల ద్వారా గ్రామాల వారీగా సమాచారం తీసుకొని ప్రతి ఇంటికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

## ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన డ్యామ్ యస్.ఈ. మల్లికార్జున రావు, ఈ. ఈ .సీతారాం..



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 3 అక్షర కలం :**

నాగార్జునసాగర్ డ్యాం నూతన ఈ.ఈ.గా బాధ్యతలు స్వీకరించిన ఎం సీతారాం , యస్.ఈ.మల్లికార్జున రావు బుధవారం నాడు మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కొందూరు జయవీర్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం నాగార్జునసాగర్ డ్యాం సంబంధించిన పాలు అంశాలపై చర్చించడం జరిగింది. నాగార్జునసాగర్ డ్యాం భద్రత ,నీటి నిల్వల గురించి అడిగి తెలుసు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ,ప్రాజెక్ట్ అధికారులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన



**అక్షర కలం ( సెప్టెంబర్ 03 నర్సంపేట)**

నర్సంపేట పట్టణంలోని 15వ వార్డు తెలంగాణ కాలనీలో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులతో సామూహిక కుంకుమార్చన ఏర్పాటు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని మహాలక్ష్మి దేవిని ఆరాధించారు, ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పవన్ శర్మ అయ్యగారు హాజరై కుంకుమార్చన ద్వారా ఆధ్యాత్మిక శోభ వెల్లువిరుస్తుందని తెలిపారు. కేవలం నవరాత్రుల్లోనే కాకుండా నిజ జీవితంలో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక,ధార్మికత, ప్రవృత్తి , సాంస్కృతి, జీవన విధానాలలో మార్పు తీసుకురావాలని కోరారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శోభ యాత్ర ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..



**నల్లగొండ సెప్టెంబర్ 3 అక్షర కలం :**

జిల్లా పోలీస్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ రోజు గణనాధుని నిమజ్జన శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో గణేష్ శోభాయాత్ర శాంతియుతంగా కులమతాలకు అతీతంగా సోదరభావంతో ఘనంగా నిర్వహించుకావాలని అన్నారు.శోభ యాత్రకు పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందనీ తెలిపారు.జిల్లా ప్రజలు, యువత పోలీస్ వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, యస్బి డీఎస్పీ మల్లారెడ్డి నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఓ శ్రీనివాసులు,సిఐలు రాఘవ రావు,రాము,రాజశేఖర్ రెడ్డి,మహా లక్ష్మయ్య,కరుణాకర్, ఆర్.ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీను,నరసింహ,ఎస్.ఐలు సైదులు, సైదా బాబు, రాజీవ్, సాయిరాం, డి.పి.ఓ సిబ్బంది మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి.



**రామన్నపేట, అక్షర కలం (ప్రతినిధి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట సివిల్ కోర్టులో సెప్టెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయం తో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్, రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట, వలిగొండ, అడ్డగుడూరు ఎస్ఐ లు నాగరాజు, యుగేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలి.... ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 03 అక్షర కలం న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ప్రజావాణి కి ఇచ్చిన ఫిర్యాదులపై స్పందన వస్తుండడంతో ప్రజలకు ప్రజావాణి పై విశ్వాసం పెరుగుతుందన్నారు. అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 22 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఎమ్మార్వో ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం.

**సూర్యాపేట, సెప్టెంబర్ 3 ( అక్షర కలం ):**

సైబర్ జాగ్రోక్త్ దివాస్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు విద్యార్థులకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ వారియర్స్ లాగా పని చేయాలని సైబర్ మోసాల పట్ల చుట్టుపక్కల ఉన్న పెద్దలను అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు సాంకేతికం ఉపయోగించి చేస్తూ వినియోగదారులకు బహుమతుల రూపంలో, లోన్ ల రూపం ఆశ చూపుతూ ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నావ్ వారిని గుర్తించాలని కోరారు. సైబర్ మోసగాళ్లు పలు రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారు, నకిలీ ఆర్టిఏ ఈ చలాన్ పేరుతో మోసాలు చేస్తున్నారని ఫేక్ ప్రొఫైల్ స్కానర్లను పెట్టి మోసం చేస్తున్నారని సూచించారు. కస్టమర్ కేర్ రెండు సంప్రదించే సమయంలో నకలి కస్టమర్ కేర్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటి పట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాంకేతికత ఇంటర్నెట్ వాడే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు ఈ కార్యక్రమం నందు కళాశాల విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాలరాజు, సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది మహేష్ సైదులు ఉన్నారు.



## నెలాఖరుకు నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి

### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

**అమరావతి,**

రాష్ట్రంలో రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరుకు నల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి అవ్వాలని మార్క్ ఫెడ్ అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో వ్యవసాయ శాఖ, అనుబంద శాఖల ఉన్నతాధికారులతో పొగాకు, ప్రత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు శ్రమ వృథా కాకుండా, మార్కెట్లో సమయానికి పంట కొనుగోళ్లు జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం కట్టు-దిట్టమైన చర్యలు తీసుకుంటోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతు ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటు-న్నామని తెలిపారు. వాణిజ్య కేంద్రాల్లో ఎటు-వంటి అవినీతి, ఇబ్బందులు చోటు-చేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించామని, రైతు శ్రేయస్సే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకును 80 మిలియన్ కిలోలు పండించటం జరిగిందని, ఇప్పటివరకు 22 కంపెనీలు 40 మిలియన్ కిలోలు కొన్నారని, అదే విధంగా 15 మిలియన్ కిలోలు ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 55 మిలియన్ కిలోలు కొనడంతో ఇంకా 20 మిలియన్ కిలోలు ప్రయివేట్ కంపెనీ వారు అత్యవసరంగా ఈ నెల చివరి లోగా కొనాలని ఆదేశించారు. మిగిలిన 5 కిలోలు మార్క్ ఫెడ్ కొనుగోలు చేస్తుందన్నారు. 2025-26 రబి సీజన్ లో నల్లబెర్లి పొగాకు ను ఎవరు పండించకూడదని ఇందుకోసం 740 జీవో విడుదల చేసామన్నారు. కంపెనీలతో ఎంఓయూలు చేసుకున్న రైతులు మాత్రమే తెల్ల బర్లీ పోగాకును పండించాలని అన్నారు. నల్ల బర్లీ పంటను వేయకుండా రైతులు శనగలు, మినుములు, పెసలు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలను వేయాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ప్రత్తి సాధారణ సాగు విస్తీర్ణం 5.28 లక్షల హెక్టార్లు కాగా 4.02 లక్షల హెక్టార్లలో పంట సాగు చేయబడిందని మరియు దాదాపు 7.12 లక్షల మెట్రిక్ టన్నుల ప్రత్తి దిగుబడి అంచనా వేశామన్నారు. ??ఖరీఫ్ సీజన్లో పండినటువంటి ప్రత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కనీస మద్దతు ధర కలిగేలా రైతుల వద్ద ప్రత్తిని కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అక్టోబర్ 1 నాటికి సిసిఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేయాలని ఇందుకోసం తగిన చర్యలను చేయాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

## జల్‌జీవన్ మిషన్ కింద నల్లా కనెక్షన్లు

### కేంద్ర శాఖ ఆదేశాలు

**ఏలూరు**

స్వచ్ఛ భారత్ మిషన్ జల జీవన్ మిషన్ అమలు, నిర్వహణపై బుధవారం ఢిల్లీ నుంచి డిపార్ట్మెంటు- ఆఫ్ డ్రింకింగు వాటరు అండ్ శానిటేషన్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 16 జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జల జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జిల్లాలో జరుగుతున్న పనులకు సంబందించి సెక్రటరీ కి వివరించారు. జిల్లాలో 4,79,752 ఇళ్ళకు గాను ఆగస్టు 2019 నాటికి 2,56,892 ఇళ్ళకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వగా, జలజీవన్ మిషన్ నందు 1,60,006 ఇళ్లకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు.మరో 62,854 ఇళ్ళకు మంచినీటి కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు.జిల్లాలో 603 గ్రామములకు గాను 306 గ్రామములు హర్ ఘర్ జల్ గ్రామములుగా ధ్రువీకరిచబడ మైనదన్నారు.జిల్లాలో 4 ల్యాబ్ లకు గాను 3 ల్యాబ్లు కఆఇర అక్రిడిటేషన్ అయివున్నాయి. జిల్లాలో 45 ప్రత్యేక గిరిజన గ్రామములో 2848 ఇళ్ళకు గాను 2396 ఇళ్ళకు మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. మరో 452 కనెక్షన్లు డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.అన్ని నీటి వనరులను ఫీల్డ్ యూసర్ యాప్ ద్వారా జియోటాగ్ చేయించి, ఫిజికల్ పురోగతిని ఎప్పటికప్పుడు పొందుపరచాలన్నారు.

## లిడ్ క్యాప్ భూములకు రక్షణ అధికారులకు మంత్రి డోలా ఆదేశం

**అమరావతి,**

లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంతోపాటు- వాటిని పీ.పీ.పీ మోడల్ లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో లిడ్ క్యాప్ పై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో తిరుపతి, విజయవాడలో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణంపై మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్వీ ఆటో నగర్ లోని 4.5 ఎకరాలు, విజయవాడ ఆటో నగర్ లో 1 ఎకరా లిడ్ క్యాప్ స&థలాల్లో మల్టీ పర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేసే అంశంపై సమీక్షలో సుధీర్ఘంగా చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి విధి, విధానాలు రూపొందిస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ సమీక్షలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎం. ఎం. నాయక్, లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేష్, ఈడీ టీ-వీఎస్ ప్రసాదరావు,సునీల్ రాజ్ కుమార్, లిడ్ క్యాప్ మేనేజన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుబ్లేడులో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన నరేష్ రెడ్డి







**అక్షరకలం/పాలేరు :**

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుబ్లేడ్ గ్రామంలోని చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ప్రభుత్వం ఉచిత విద్యుత్తును ఇవ్వడం సంతోషకరమన్నారు అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్ ఈ కార్యక్రమం చేయటం అభినందనీయమన్నారు ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని సూచించారు అనంతరం పవర్ కమిటీ ఆధ్వర్యంలో పాలకి వినాయక సేవలో భక్తులతో పాటు ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సుబ్లేడు మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ సంగ బత్తుల సుమన్ రెడ్డి మందడి రవికాంత్ రెడ్డి గడ్డం కరుణాకర్ రెడ్డి కమిటీ సభ్యులు కోటయ్య వేణు భరత్ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 5వ తేదీ శుక్రవారం నాడు సూర్యాపేట పట్టణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి

**భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనంతల కృపాకర్, ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు**




**సూర్యాపేట, 3 (అక్షర కలం)**

సూర్యాపేట పట్టణంలో సెప్టెంబర్ 5వ తేదీన గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనంతుల కృపాకర్, ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు అన్నారు.. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో దాదాపు 450 విగ్రహాలు ఏర్పాటు చేశారని నవరాత్రుల పూజలు నాలుగో తారీకుతో ముగుస్తాయని, కాబట్టి 5వ తేదీన శుక్రవారం నాడు గణేష్ నిమజ్జన శోభాయాత్రను అత్యంత వైభవంగా శోభాయమానంగా నిర్వహించి, సూర్యాపేట సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ లో విగ్రహాల నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. నిమజ్జనం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పి సహకారంతో 14 ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కావున సూర్యాపేట పట్టణంలోని 48:వార్డులలోని విగ్రహాలన్నీ సద్దల చెరువులో నిమజ్జనం చేయాలని వారు తెలిపారు. వేదాంత భజన మందిరం మట్టి గణపతి పూజలు ముగిసిన తర్వాత ఊరేగింపుగా పూల సెంటర్ వద్ద శోభాయాత్ర మొదలవుతుందని వారు తెలిపారు. శోభా యాత్ర కార్యక్రమంలో సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వారు తెలిపారు ... సూర్యాపేట పట్టణంలోని చంద్రన్న కుంట,ముత్యాలమ్మ గుడి, కృష్ణ టాకీస్ ఏరియా ,సీతారాంపురం ఎన్టీఆర్ నగర్, బర్లపెంట బజార్ కు చెందిన విగ్రహాలని పిఎస్ఆర్ సెంటర్ తీసుకుని వచ్చి అక్కడ నుంచి పూల సెంటర్ మీదుగా కోర్టు చౌరస్తా మీదుగా సద్దల చెరువు వద్దకు తీసుకుని వచ్చి నిమజ్జనం చేయాలని వారు తెలిపారు.. కాబట్టి అందరు కూడా ఐదవ తేదీన గణేష్ విగ్రహాల నిమజ్జనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, బైరు వెంకన్న, దంతాల రాంబాబు, కార్యదర్శి గండూరి రమేష్, భువనగిరి సృజన్, కారింగుల ఉపేందర్ విహెచ్పి 'జిల్లాఅధ్యక్షులు, చేకూరి కృష్ణ, కోడి లింగయ్య, గుండా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని యువకుడు మృతి

**చిట్యాల: అక్షర కలం (ప్రతినిధి)**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి జాతీయ రహదారిపై కారు ఢీకొని యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దేశపాక శ్రీకాంత్ చిట్యాల పట్టణానికి చెందిన శివ కార్తీక్ బైక్ పై వస్తున్నారు. దాటుతున్న కాపర్తి చెరువు వద్ద ఉన్న యూటర్న్ లో రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి చిట్యాల వైపు వెళుతున్న మహేంద్ర కారు అతివేగంతో బైక్ ను ఢీకొట్టగా శ్రీకాంత్, శివ కార్తికులకు తీవ్ర గాయాలు అయ్యాయని, చికిత్స నిమిత్తం శ్రీకాంత్ ను హైదరాబాదులోని ఓ



ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున మూడు గంటలకు దేశపాక శ్రీకాంత్( 20) మరణించాడని తెలియజేశారు శివ కార్తిక్ కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలియజేశారు. మృతుడు తల్లి దేశపాక ఉమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చిట్యాల ఎస్ఐ మామిడి రవి తెలిపారు.

# ఈ నెల 5వ తేదీన గ్రామపాలన అధికారులకు నియామక పత్రాల జారీ .. సిసిఎల్ఏ లోకేష్ కుమార్







**గ్రామ పాలనాధికారుల నియామక పత్రాల అందజేత ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ**

**సీసీఎల్ఏ లోకేష్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

సెప్టెంబర్ 5వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లో జీపీఓలకు అందించే నియామక ఉత్తర్వు పత్రాల పంపిణీ పై చేయవలసిన ఏర్పాట్ల పై రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.గ్రామపాలనాధికారి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వు పత్రాలు అందించనున్నట్లు సిసిఎల్ఏ అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా అభ్యర్థుల హాజరుకు ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైదారాబాద్ మాదాపూర్‌లోని హెచ్ఐసీసీ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 307మందిని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకుంటారన్నారు. 6 ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి కార్యక్రమానికి తీసుకెళ్ళేందుకు భోజనం, వసతులు సమకూర్చినట్లు వివరించారు. 307 మంది గ్రామ పాలానాధికారులకు వారి సొంత మండలంలో కాకుండా ఇతర మండలాలలో నియమించేందుకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో కౌన్సిలింగ్ ద్వారా ఎంపికైన క్లస్టర్లకు ఉత్తర్వులు ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్ష లో డీఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస్ రావు, అధికారులు పాల్గొన్నారు.

# బెండలపాడులో ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి..

## - అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత గృహం





**అక్షర కలం /ఉమ్మడి జిల్లా బ్యూరో భద్రాద్రి కొత్తగూడెం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ





కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, మెహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వేంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి తదితరులు ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి ముందుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బచ్చల నరసమ్మ, రమణల గృహాలను ప్రారంభించి వారితో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం సభలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించేందుకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 2 లక్షల 5 వేల 297 ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోందని వివరించారు.ఇప్పటికే 1 లక్ష 5 వేల లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయాన్ని జమ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు మొత్తం రూ. 5 లక్షలు నాలుగు విడతల్లో మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.గతంలో వైఎస్ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తర్వాత పది సంవత్సరాల పాటు ఆగిపోయిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయ వంతంగా అమలవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.నూతన గృహప్రవేశాల సందర్భంగా గ్రామంలో అడుగుపెట్టగానే చిరు జల్లులు కురవడం దేవుని ఆశీర్వాదాలుగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. బెండలపాడు గ్రామానికి మొత్తం 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి లబ్ధిదారులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్



**మంగపేట, సెప్టెంబర్ 03 ( అక్షర కలం )**

: గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్( ఐపీఎస్ ) ప్రజలకు సూచించారు. మండలంలోని కమలాపురంలోని బిల్ట్ ఇంటెక్ వెల్ వద్ద గోదావరి నది ఉధృతిని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వరద పెరిగి ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ముంపు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లడం కానీ, పడవలలో నదులు దాటడం కానీ చేయకూడదని హెచ్చరించారు.విపత్కర పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, డయల్ 100 ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు (డిడిఆర్ఎఫ్) బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఆయన వెంట ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి,మంగపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పదిహేనుగంటలు సీతారామచంద్ర స్వామి వారి దర్శనాలు బందు




అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి

రామాలయ దర్శనాలు బందు కానున్నాయి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో పదిహేను గంటల పాటు దర్శనాలు నిలిపివేయనున్నారు సెప్టెంబరు ఏడోవ వ తారీకుఆదివారం రోజున పాక్షికంగా చంద్రగ్రహణం ఆరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి మరుసటి రోజు తెల్లవారుజామున మూడు గంటల వరకు రామాలయం తలుపులు మూసివేయనున్నారు ఎనిమిదొవ తారీకు సోమవారం తెల్లవారుజామున మూడు గంటలకు సుప్రభాతం.ఆలయ శుద్ధి సంప్రోక్షణ ఆరాధన సేవా కాలం నివేదన తర్వాత ఉదయం ఏడు గంటల ముప్పై నిమిషాల నుండి స్వామివారి దర్శనాలు పున ప్రారంభం అవుతాయని ఆలయ ఈవో దామోదర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు వస్తే పి.డి.యస్.యు.నాయకులను అరెస్టు చేస్తారా

అక్షరకలం /భద్రాచలం ప్రతినిధి



వసతి గృహాలకు పెండింగ్లో ఉన్న బిల్స్, ఉద్యోగస్తుల మెడికల్ బిల్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ని తక్షణమే విడుదల చేసివిద్యా రంగానికి ముప్పైశాతం నిధులు కేటాయించిభద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి భద్రాచలం కేంద్రంగా లా కళాశాలని ఏర్పాటు చేయాలి చర్ల కేంద్రంగా డిగ్రీ ప్రభుత్వం కళాశాల ఏర్పాటు చేయాలిగురుకు లాలకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలిప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఫీజులు వసూళ్లు, స్కాలర్షిప్ రాలేదని ప్రభుత్వం వసూళ్లు చేయడం చాలా దారుణమైన విషయం ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించాలి యూనివర్సిటీ ఫీజు పేరుతో ప్రవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు వసూలు చేస్తున్నట్టు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేయడం చాలా దారుణమైన విషయం ఈ విషయాలపై దృష్టి పెట్టి సమస్యను పరిష్కారం చేయండి విద్యార్థి సంఘ నాయకులను అరెస్ట్ చేయడం కాదు.ఈ సమస్యలు అన్ని పరిష్కారం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అడుగు పెట్టాలి.విద్యాశాఖ మంత్రిని నీయమంచలేని ప్రభుత్వం.ఇలా అనేక విద్య సంస్థల హాస్టల్లో శిథిలావ స్తులైనటువంటి భవనాలు. ఇప్పటికీ ఏమి ఫ్మ్ పి.యం.యచ్ హాస్టల్ కి సొంత భవనాలు లేకుండా అద్దె భవనాలలో గడుపుతున్న వారికి సరైన అద్దె కట్టకుండా ఇబ్బందులు పడుతున్న వార్డెన్ లు.ఈ జిల్లాలో అనేక హాస్టల్ లు స్వాగతం పలుకుతున్నాయి. వాటిపై మీ ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కారం మార్గంగా మీరు పని చేయాలి. కానీ విద్యార్థి సంఘ నాయకుల్ని అరెస్టు చేస్తే సమస్యలు పరిష్కారం కావు ప్రజాస్వామాన్ని కాపాడండి.

# కాలేశ్వరం పై రాజకీయ కుట్ర...రావులపల్లి రాంప్రసాద్

అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి



కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని సీబీఐకి అప్పగించడం బీజేపీ, కాంగ్రెస్ రాజకీయ కుట్రలో భాగమేనని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ స్పష్టం చేశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్పగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించడానికి చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నారన్నారు. సీబీఐ విచారణ పేరుతో కేసీఆర్, హరీష్ రావులను ముట్టుకుంటే తెలంగాణ ప్రజలు సహించబోరని, ఇందుకు కాంగ్రెస్, బీజేపీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాంప్రసాద్ హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ తప్పుడు ప్రచారం చేసి తెలంగాణ పేరు ప్రతిష్ఠల్ని మంటగల్పడమే కాక,ఈ అంశాన్ని సీబీఐ విచారణకు సిఫార్సు చేయడాన్ని బి.ఆర్.ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించే కుట్రలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు.

# గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోవాలి

**జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**

**నిఘా నీడలో శోభాయాత్ర నిరంతర పర్యవేక్షణ**

**950 మంది సిబ్బందితో శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు**

**జిల్లా వ్యాప్తంగా 5984 విగ్రహాల ఏర్పాటు**

**శోభ యాత్ర సందర్భంగా పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ డైవర్షన్**

**నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల ఏర్పాట్లు**

**దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో నిమజ్జన ప్రాంతాలనీ పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**దేవరకొండ పోలీస్ స్టేషన్ సందర్శించి తనిఖీ చేసిన ఎస్పీ**

నల్లగొండ, సెప్టెంబర్,3 (అక్షరకలం )ప్రతినిధి:

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 5 వ తేదీ శుక్రవారం రోజున నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు భద్రతా ఏర్పాటు చర్యలు తీసుకుందని జిల్లా యస్.పి గారు తెలిపారు. దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో అజ్మాపూర్ మరియు దేవరకొండ లోకల్ లోని కొన్ని నిమజ్జన ప్రాంతాలనీ దేవరకొండ ఏఎస్పి మౌనిక ఐపీఎస్, ఆర్.డి.ఓ మరియు ఇతర శాఖ అధికారులతో కలిసి పరిశీలించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం దేవరకొండ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి సిఐ గారిని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, తనిఖీ చేయడం జరిగింది.అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ క్రైమ్ రికార్డ్,జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా గణేష్ శోభాయాత్రకు పోలీస్ యంత్రాంగం శాంతియుతంగా నిర్వహించుటకు తీసుకున్న చర్యలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ గణేష్ శోభాయాత్ర జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటివి కెమెరాలతో పాటు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి,జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు.ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసి తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలోని 9 అడుగుల లోపు విగ్రహాలు నల్లగొండ పట్టణంలోని వల్లభ రావు చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగింది.9 అడుగుల పై బడిన విగ్రహాలు 14వ మైలురాయి వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ నిఘా పెట్టామని తెలిపారు.







### నిమజ్జన భద్రత కోసం 950 మంది సిబ్బంది

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఎస్పీ గారి పర్యవేక్షణలో ఒక ఏఎస్పీ , ఆడిషనల్ ఎస్పీ, ఐదుగురు డీఎస్పీలు, 23 మంది సీఐలు, 60 మంది ఎస్సైలు, 850 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళ కానిస్టేబుల్స్, హోంగార్డులు, బాంబ్ స్క్వాడ్,డాగ్ స్క్వాడ్, ఏ.ర్ సిబ్బంది స్పెషల్ పార్టీ తో కలిపి మొత్తం 950 బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.

### సిసిటివి కెమెరాల పర్యవేక్షణలో శోభ యాత్ర

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ మరియు దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 1500 సీసీటీవీ కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామని అన్నారు.

### నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి .

జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని వల్లభరావు చెర్వు, మూసి రివర్,14 వ మైలు రాయి, మిర్యాలగూడ వాడపల్లి, నాగార్జున సాగర్, దయ్యాలగండి, అడవిదేవులపల్లి,దేవరకొండ కొండబీమనపల్లి, డిండి వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి,పోలీసు పికెట్లు ఫ్లడ్ లైట్లు,క్రేన్లు , ఏర్పాటు చేశామని,నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉన్నారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్

నిమజ్జనం రోజున జిల్లా కేంద్రంలోని ప్రజలకు,వాహనదారులకు శోభ యాత్ర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభ యాత్ర నిర్వహించే మార్గం గుండా ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు శోభ యాత్రకు నిర్దేశించిన మార్గం గుండా వెళ్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారికి సహకరించాలి.

5 వ తేదీ శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలోకి వచ్చే ప్రజల కు విజ్ఞప్తి..

హలియ - దేవరకొండ నుంచే హైదరాబాద్ కు వెళ్ళే వాహనదారులు %జీవీ% గౌడ్ రోడ్డు, ఈద్గా వయా మునుగోడు బై పాస్ ఐటీ హబ్ మీదిగా మళ్ళించనైనది.

మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్ వెళ్లే వాహనాలు తిప్పర్తి, నకేరేకల్,నార్కట్ పల్లి మీదిగా హైద్రాబాద్ వైపు మళ్లించనైనది.

హైద్రాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్లే వాహనాలు నార్కట్పల్లి నకేరేకల్ వయా తిప్పర్తి మీదిగా మిర్యాలగూడ మళ్లించనైనది.

హైదరాబాద్ నుంచి హలియ - దేవరకొండ కు వెళ్ళే వాహనదారులు ఐటీ హబ్ మునుగోడు బై పాస్,ఈద్గా వయా,%జీవీ% గౌడ్ %శ% రోడ్డు మీదిగా మళ్ళించనైనది

దేవరకొండ నుంచి మిర్యాలగూడ వెళ్ళే వాహనదారులు డి.ఈ.ఓ ఆఫీసు నుంచి మళ్లించడం జరిగింది.

శోభయాత్ర లో పాల్గొనే భక్తులు పాటించ వలసిన నిబంధనలు

1.శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవర్షన్ ఉంటాయి.కాబట్టి ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలి.

2) గణపతి విగ్రహాల్ని తీసికొని వెళ్ళే వాహనాలను చెకప్ చేయించుకోవాలి .

3 ) మద్యం త్రాగి వాహనాలను నడుపరాదు . మద్యం త్రాగి వాహనాలు నడిపే వారిపై ఆల్కామీటర్ పరీక్షలు జరుపబడును,మద్యం త్రాగివున్నట్లుయితే వారిపై చర్యలు తీసుకొనబడును .

4 ) డి.జేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదు .

5) టపాకాయలు కాల్చరాదు .

6) మహిళలు , విలువైన వస్తువులు ధరించకుండా ఉంటే మేలు .

7) ఊరేగింపులో చిన్న పిల్లలు తప్పిపోయే అవకాశం ఉంటుంది . కాబట్టి తగు జాగ్రత్తలు తీసికోవాలి .

8)నిమజ్జనం జరిగే ప్రాంతంలో చెరువుల, కాలవల వద్ద చిన్న పిల్లలు అనుమతించబడరు .

9) మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.ఆకతాయిల పట్ల షి టీం బృందాలు నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

10) ప్రజలు పోలీసులకు సహకరించి శోభాయాత్ర విజయవంతంగా పూర్తి అయేటట్లు చూడాలి

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇందుకోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు తెలపడం జరిగింది. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని అన్నారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**కొత్తగా మంజూరైన ఐటిఐ కళాశాల మండల కేంద్రంలో ఉన్న సర్వే నెంబర్ 254లో ప్రభుత్వ భూమి లోనే ఏర్పాటు చేయాలి**

**వామపక్ష పార్టీల డిమాండ్**

**మండల నాయకుల రిలే నిరాహార దీక్షలు**

అక్షరకలం/పాలేరు:

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వివిధ రకాలైన సమస్యలపై బుధవారం వామపక్షాల పార్టీలైన సిపిఐఎం , బీఎస్పీ,, బి ఆర్ ఎస్, టిడిపి ల ఆధ్వర్యంలో మండలంలోని అనేక రకాలైన సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి, అధికారులకు తెలియాలనే ఉద్దేశంతో వామపక్ష పార్టీల తరపున రిలే నిరాహార దీక్షలు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ రకరకాలైన సమస్యల తో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు అవస్థలు పడుతున్నారని అవి ఏ మనగా తిరుమలాయపాలెం మండలంలో సాయంత్రం ఐదు నుంచి ఆరు గంటలు కాగానే చీకటిపడి ఎదురుగా వచ్చేవారు కూడా కానరాని పరిస్థితి ఏర్పడింది అక్కడికి రాత్రి సమయం లో ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది కావచ్చు వివిధ రకాలైన పని నిమిత్తం వచ్చే వారు కావచ్చు రాత్రి పడగానే భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఉన్నది. ఎర్రగడ్డ స్టేజి నుండి పెట్రోల్ బంక్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా బస్టాండ్ ఏర్పాటు చేయాలని , సుదూర ప్రాంతాలనుండి పని నిమిత్తం కావచ్చు, ఉద్యోగరీత్యా కావచ్చు వచ్చి పోతున్నటువంటి ఆడపడుచులకు మరుగుదొడ్లు , లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించాలని ఆరు నెలల క్రితం మంత్రి పొంగులేటి . శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలనుసారం ముగ్గు పోశారు. కానీ అధికారులు ఆ పని ఇంతవరకు కార్యరూపం దాల్చకుండానే ముగ్గు చెరిగిపోయింది మండలానికి వచ్చినటువంటి అభివృద్ధి అధికారులు కానీ ప్రభుత్వాలు మారినా మంత్రులుగా ఉన్నవారు గానీ తిమలాయపాలెం మండలాన్ని పట్టించుకోక పోవడంతో మండల కేంద్రం అభివృద్ధిని నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొత్తగా తిరుమలాయపాలెం మండలానికి ఐటిఐ కళాశాల నిర్మాణానికి ఏర్పాటు చేశారు. ఆ కళాశాల ఖమ్మం నుండి వరంగల్ వెళ్ళు హైవే రోడ్డుకి ప్రక్కనే సర్వేనెంబర్ 254లో ప్రభుత్వ భూమి ఉన్నందున ఐటిఐ కళాశాలను రోడ్డు ప్రక్కన నిర్మించినట్లయితే విద్యార్థులకు అన్ని వసతులతో కూడినటువంటి కళాశాల ఉన్నట్లు అవుతుందని గతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విన్నవించగా మండల కేంద్రానికి అభివృద్ధి కొరకు తోడ్పడతామని మాట ఇచ్చారు కానీ అది ఆచరణలో లేనందున వామపక్ష పార్టీలైన సిపిఐఎం, టిడిపి, బిఎస్పి , బి ఆర్ ఎస్ పార్టీల నాయకులం అందరం కలిసి మండల కేంద్రంలో అభివృద్ధి పనులు చేపట్టేంతవరకు నిరాహార దీక్షలను విరమించేది లేదని ప్రభుత్వానికి డిమాండ్ విసురుతున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్ , మండల కార్యదర్శి కొమ్ము పూలే, నల్లగట్టు శంకర్ మహారాజ్, బి ఆర్ ఎస్ మండల నాయకులు పోలే పొంగు వెంకటేశ్వర్లు, గంట కృష్ణ , రామచంద్రు, దాసరి మహేందరూ దాసరి మహేందర్, నర్సుల వెంకటేష్, కొలిచలం స్వామి, ముత్తయ్య వివిధ గ్రామాల నుంచి నిరహర దీక్షలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చౌక ధరల దుకాణాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

## మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం.

నిడమానూరు/ సెప్టెంబర్ 3 (అక్షర కలం )



నిడమానూరు మండలం పరిధిలో మార్లగడ క్యాంపు గ్రామంలో నూతన రేషన్ దుకాణాన్ని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నం దుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి కు ధన్యవాదాలు తెలియజేయాలని, అదేవిధంగా లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో కొండ శ్రీనివాస్ రెడ్డి , ముంగి శివమారయ్య , ఉమ్మడి ఆనంద్ రెడ్డి , ఉమ్మడి వల్లపురెడ్డి ,నాగేశ్వరావు, బట్ట వెంకటరెడ్డి ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పైలాన్‌లో ఘనంగా అన్నదానం కార్యక్రమం



నాగార్జునసాగర్ :అక్షర కలం/ ప్రతినిధి :

వినాయకచవితి నవరాత్రుల సందర్భంగా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని కొత్త బ్రిడ్జి వద్ద నెలకొల్పబడిన గణేశుడి మండపం వద్ద గణేష్ యూత్ కొత్త బ్రిడ్జి ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవకమిటి సభ్యులు పలువురు మాట్లాడుతూ.. అన్ని దానల కన్నా అన్నదానం గొప్పదని,ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాతరావు,వాల్య నాయక్, పుల్యా, శంకరయ్య,శ్రీను,అరుణ్ కుమార్, ఈశ్వర్,వినోద్, అశోక్ ,ప్రదీప్, జీవన్, సంతోష్,వెంకటేష్,పండు మరియు కొత్త బ్రిడ్జి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

సైబర్ జాగృక్త దివస్ లో భాగంగా బుధవారం అనగా సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సిహెచ్.ఆర్.వి. ఫణీందర్ ,ఖమ్మం సైబర్ నేరాలపై , అవగాహన కార్యక్రమాలను



ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ మరియు కవిత డిగ్రీ కాలేజ్ లలో నిర్వహించారు. దీనిలో భాగంగా 1) -ఈ చలనా ఫ్రాడ్ 2) ఫేక్ ప్రొఫైల్ స్కామ్ ,3) ఫేక్ కస్టమర్ కేర్ సర్వీస్ ( ఆన్లైన్ బుకింగ్స్ ) 4) పిఎం %-% కిసాన్ యోజన . ఏపికే ఫ్రాడ్, 5) పార్ట్ టైమ్ /మీషో ఫ్రాడ్, వంటి నకిలీ మొబైలు అప్లికేషన్స్ , లింకులు వంటివి వాట్సప్ మరియు టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పంపి ఈ పథకం ద్వారా లాభాలు పొందుతారని ప్రలోభపెడతారని , ఒకసారి అప్లికేషన్ ఇనస్టాల్ చేసిన తరువాత వినియోగదారుడి ఫోన్ లో గల లు, బ్యాంక్ వివరాలు, చోరీ అవుతున్నాయని , వీటి మీద దేశం లో పలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు . వాట్సప్ లో అనుమానాస్పద లింకులు క్లిక్ చెయ్యరాదని , ఓటపి లు ,బ్యాంక్ వివరాలు షేర్ చేయవద్దు అని తెలిపారు . సైబర్ నేరస్తులు పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ద్వారా,తక్కువ సమయం లో, ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని , నమ్మకం కలిగిస్తారని , అనధికార లింకులు , గ్రూప్ లు , %ూ్రాఖ% ఫైల్ ల పై నమ్మకం పెట్టుకోవద్దు అని , ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి కంప్లయింట్ చేయాలని సూచించారు . ఈ కార్యక్రమములో , సైబర్ క్రైమ్ డిఎస్పి సి హెచ్.ఆర్.వి. ఫణిందర్ , ఎస్. ఐ లు .రంజిత్ కుమార్ , విజయ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాద్, కానిస్టేబుళ్లు నాగేశ్వర రావు సుప్రియ మరియు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్స్ పాల్ గోపాల్ మరియు కవిత డిగ్రీ కాలేజ్ ప్రిన్స్ పాల్ రోజా రాణి ,ఆయా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

మంగపేట, సెప్టెంబర్ 03 ( అక్షర కలం ) :



ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ ( ఐపిఎస్ ) వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం మంగపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ పనితీరును పరిశీలించారు. రిసెప్షన్ సిబ్బంది ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని, ఫిర్యాదు అందిన వెంటనే విచారణ అధికారిని నియమించి విచారణ అనంతరం ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. 5 ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అని అడిగి, స్టేషన్ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి, ప్రతి వర్టికల్ కు ఒక అధికారిని కేటాయించి ఎప్పటికప్పుడు రికార్డులు పెండింగ్ లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు.



విచారణలో ఉన్న కేసులను పరిశీలించి ప్రతికేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ కలిగి ఉండాలని సూచించారు. మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంప్యూటర్ సిబ్బంది పనితీరును పరిశీలించి ఎటువంటి పని పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు ఫైల్ లు ఆన్లైన్లో అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, సిబ్బంది కూడా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎవరయినా గంజాయికి, మాదక ద్రవ్యాలకు బానిస అయితే వారిని రిహాబిలిటేషన్ సెంటర్ కి తరలించి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. సైబర్ మోసగాళ్ల బారిన పడి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గేమింగ్, బెట్టింగ్ అప్లికేషన్ లు వాటి ద్వారా జరిగే మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. వాటి బారిన పడి ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహి%శీ%చాలి అని ఆదేశాలు జారీ చేశారు. యాక్సిడెంట్ తదితర కేసులలో స్వాధీన పరుచుకున్న వాహనాలను పరిశీలించి, అట్టి వాహనాలను వాహన యజమానులకు అందజేయాలని ఆదేశించారు. సిబ్బ%శీ%ది ప్రతీ ఒక్కరిని విడివిడిగా వారు నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ( ఐపీఎస్ ), ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడీలపై పెద్ద కుట్ర

## సిఎం బాధ్యత వహించి ఫుల్‌స్టాప్ పెట్టాలి

## లేకుంటే పాలేరు నుండి బస్సు యాత్ర చేస్తాం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీల సత్తా చూపిస్తాం

## జిఓ 3ని రద్దు చేసినప్పుడు ఎక్కడికి పోయారీ ఆదివాసీ ఎంఎల్‌ఏలు

## బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



రాష్ట్రంలో లంబాడీలపై పెద్ద కుట్ర జరుగుతోందని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ డిమాండ్ చేశారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి జిల్లా పర్యటన సందర్భంగా లంబాడీల నాయకులను, యువతను అరెస్టు చేశారని, వెంటనే బేషరత్‌గా వారిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లంబాడీలు ఎస్‌టిలు కాదంటూ తెల్లం వెంకట్రావ్, సోయం బాబూరావు కోర్టులో పిటిషన్ వేశారని, ఇది చెల్లదని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెల్లం వెంకట్రావ్‌తో మాట్లాడి పిటిషన్‌ను ఉపసంహరించుకునేలా చేస్తానని ఇల్లందు ఎంఎల్‌ఏ కోరం కనకయ్య తనతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. లంబాడీలను అశ్రద్ధ చేస్తే ప్రభుత్వం తగిన మూల్యం చేయించుకోవాల్సి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో బస్ యాత్ర చేస్తామన్నారు. ఇది పాలేరు నుండి ప్రారంభమవుతుందన్నారు. అంతేగాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చూపుతామన్నారు. ఏజెన్సీ ఏరియాలో ఉద్యోగాలు కల్పించిన జిఓ 3ని కొట్టివేసినప్పుడు ఆదివాసీ ఎంఎల్‌ఏలెవ్వరూ నోరుమెదపలేదన్నారు. ఇప్పుడు మాత్రం గిరిజనుల మాత్రం విద్వేషాలు పెంచుతున్నారన్నారు. వెంటనే కోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకో వాలన్నారు. ఈ సమావేశంలో ధరావత్ వీరన్న,దేవేందర్, శ్రీకాంత్, బానోత్ తులసీ బాయి, చందావత్ నరేంద్ర నాయక్, పాల్గొన్నారు.

# ప్రజా సేవలకు "చల్లా కృష్ణ"

## పేద, మధ్య తరగతి ప్రజలంటే అమితమైన ప్రాణం ..

## చిన్న వయసులోనే ఉన్నత స్వభావం ..

## పేదలకు అండగా కృష్ణ సేవలు ..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





ఖమ్మం: ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడికి సరైన నిర్వచనం కృష్ణ సేవలు. నగరం లోని 59వ, డివిజన్ కు చెందిన దానవాయిగూడెం కాలనీకి చెందిన "చల్లా కృష్ణ" పేదలకు అండగా నిలుస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. నేటి సమాజంలో స్వార్థం కోసమే ఒక యంత్రంలా జీవనం సాగిస్తున్న నేపథ్యంలో పేదలకు ఆపదలో అండగా నిలిచి ఆపద్భాందవుడిగా సేవలు అందించే వారిని చేతి వేళ్లలో లెక్కించవచ్చు అనడం లో అతిశయోక్తి లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఆపదలో ఉన్న వారికి అండగా ఆర్థికంగా చేయూత అందించడం అసాధారణం అనే చెప్పొచ్చు. అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికి అండగా గత కొన్ని సంవత్సరాలుగా అనేక మందికి, రూ. 5వేలు చొప్పున ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇల్లులు, కళ్యాణ్ లక్ష్మి, పేద ప్రజల కడుపు నింపేందుకు బియ్యం సైతం అందిస్తూ తన సేవ భావాన్ని కలిగి ఉన్నారు. నిరుపేద కుటుంబ విద్యార్థులను ప్రోత్సహిస్తు వారి సౌకర్యార్థం పాఠ్యపుస్తకాలు అందించడం అనేది మామూలు విషయం కాదు. నేటి మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన ప్రాణంగా,అనుచరుడిగా అందరి శ్రేయస్సు కోరుతూ ఆది నుంచే కాంగ్రెస్ పార్టీ నేతగా ప్రజలకు సైతం పార్టీకి సంబంధం లేకుండా ఉత్తమ సేవలు అందిస్తున్న "చల్లా కృష్ణ" రానున్న ఎన్నికల్లో బీ సీ రిజర్వేషన్ లో కలిసొస్తే అందరి మన్ననలు పొందుతున్న "చల్లా కృష్ణ" పదవి పొంది మరింత ఉత్తమ సేవలు అందిస్తారని ప్రజలు కోరుతున్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955